తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 99484 62690

సంపుటి:02 సంచిక :254 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 28 శనివారం డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-
Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur

# మన్మోహన్‌కు ప్రముఖుల నివాళి

● ఇంటికి వెళ్లి నివాళి అర్పించిన రాష్ట్రపతి ముర్ము ● ప్రధాని మోడీ, అమిత్ షా తదితరుల శ్రద్ధాంజలి ● కేబినేట్ భేటీలో ఘనంగా నివాళి ● వారంపాటు దేశంలో సంతాపదినాలు ● అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు ● ప్రధాన కార్యాలయాలపై జాతీయజెండా అవనతం





**న్యూఢిల్లీ,డిసెంబర్27తెలుగు వెలుగు:**

భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నేత మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి ప్రధాని మోదీ, హోంశాఖ మంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా తదితర ప్రముఖులు నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతిపై రాజకీయ, సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూయడంతో దేశ ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆయన పార్థివదేహానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరంద్రమోదీ నివాళులర్పించారు. శుక్రవారం ఉదయం మన్మోహన్ నివాసానికి వెళ్లిన వీరు.. ఆయన భౌతికకాయం వద్ద అంజలి ఘటించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఆర్థికవేత్తగా, సంస్కరణల సారథిగా మన్మోహన్ సింగ్‌ను దేశం గుర్తుంచుకుంటుంది. ఆర్‌బీఐ గవర్నర్ సహా అనేక కీలక పదవుల్లో దేశానికి సేవలందించారు. పీవీ హయాంలో ఆర్థికమంత్రిగా దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చివేశారు. దేశం, ప్రజల పట్ల ఆయన సేవాభావం స్మరించుకోదగినది. విలక్షణ పార్లమెంటేరియన్‌గా ఆయన సేవలు అందించారు. ఎన్నో కీలక పదవులు చేపట్టినా నిరాడంబర జీవితం గడిపారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలపై ఆయనతో చాలాసార్లు మాట్లాడా. ఆయన మృతి విచారకరం.

వివరాలు 2లో



## మన్మోహన్‌కు సోనియా, రాహుల్ నివాళి

### ఖర్గే తదితరులు శ్రద్ధాంజలి

### నేడు ఎఐసిసి కార్యాలయానికి పార్థివదేహం

**న్యూఢిల్లీ,డిసెంబర్27తెలుగు వెలుగు:**

భారత మాజీ ప్రధానమంత్రి, దేశ ఆర్థిక సంస్కరణల రూపకర్త మన్మోహన్ సింగ్ (92) పార్థివ దేహానికి కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ నివాళులు అర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాహుల్ గాంధీ మాట్లాడుతూ 'మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా అపారమైన జ్ఞానం, సమగ్రతతో భారతదేశాన్ని అభివృద్ధి వైపు నడిపించారు. ఆయనలోని వినయం, ఆర్థికశాస్త్రంపై ఆయనకున్న లోతైన అవగాహన దేశానికి స్ఫూర్తినిచ్చాయి. నా జీవితంలో ఎంతో ముఖ్యమైన ఓ గురువును కోల్పోయాను' అని అన్నారు. ప్రియాంకా గాంధీ వాద్రా, ఆమె భర్త రాబర్ట్ వాద్రా సైతం మన్మోహన్ నివాసానికి చేరుకున్నారు. రాబర్ట్ వాద్రా మాట్లాడుతూ.. మన్మోహన్ ఎల్లప్పుడూ ప్రజల గురించే ఆలోచిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేసేవారని పేర్కొన్నారు. ఆర్థిక విషయాలపై ఆయనకు చాలా జ్ఞానం ఉందని అన్నారు. మన్మోహన్ సింగ్ యూపీఏ హయాంలో 2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా పని చేశారు. కాంగ్రెస్ పార్టీతో, గాంధీ కుటుంబంతో మన్మోహన్‌కు మంచి సంబంధాలు ఉన్నాయి. గురువారం రాత్రి ఆయన మరణవార్త తెలియడంతో కర్ణాటకలోని బెళగావిలో జరుగుతున్న సీడబ్ల్యూసీ సమావేశాలను అర్ధంతరంగా ముగించి.. మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ వెంటనే దిల్లీకి బయలుదేరారు. దిల్లీలోనే ఉన్న సోనియా, ప్రియాంక ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు.శనివారం ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. దీనిపై అధికారిక ప్రకటన చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మన్మోహన్ పార్థివ దేహాన్ని ఆయన నివాసంలో ఉంచారు. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు. రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

## మన్మోహన్‌కు రేవంత్ నివాళి

### పార్థివదేహం వద్ద మంత్రులతో కలసి శ్రద్ధాంజలి

**న్యూఢిల్లీ,డిసెంబర్27తెలుగు వెలుగు:**

మాజీ ప్రధాని, ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. సీఎంతోపాటు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, తెలంగాణ ఎంపీలు ఢిల్లీలోని మోతీలాల్ నెహ్రూ మార్గ్ వద్ద ఉన్న మన్మోహన్ సింగ్ నివాసానికి చేరుకున్నారు. పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి డిమాండ్ చేశారు.

వివరాలు 2లో



## ముంబై ఉగ్రదాడి కుట్రదారు

### హాఫీజ్ అబ్దుల్ రహ్మాన్ మక్కీ మృతి

**లాహోర్,డిసెంబర్27 తెలుగు వెలుగు:**

ముంబై ఉగ్రదాడి కుట్రదారు, లష్కరే తోయిబా (ఎల్‌ఈటీ) డిప్యూటీ చీఫ్ హాఫీజ్ అబ్దుల్ రహ్మాన్ మక్కీ శుక్రవారం పాకిస్థాన్‌లో గుండెపోటుతో మరణించారు. గత కొద్ది రోజులుగా లాహోర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మధుమేహ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతూ.. శుక్రవారం తెల్లవారుజామున ఆయన తుది శ్వాస విడిచారని జమాత్-ఉద్-దవా అధికారి ధృవీకరించారు. కాగా, 2019 మేలో మక్కీని పాకిస్తాన్ ప్రభుత్వం అరెస్టు చేసింది. 2020లో పాకిస్తానీ ఉగ్రవాద నిరోధక కోర్టు టెర్రర్ ఫైనాన్సింగ్ కేసుల్లో అతనిని దోషిగా నిర్ధారించడంతో

వివరాలు 2లో







## తెలంగాణ టెట్ హాల్‌టిక్కెట్లు విడుదల

### జనవరి 2 నుంచి 20 వరకు పరీక్షల నిర్వహణ

**హైదరాబాద్,డిసెంబర్27తెలుగు వెలుగు:**

తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్‌కు హాల్‌టికెట్లు విడుదలయ్యాయి.

వివరాలు 2లో



## పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ మహాత్మాగాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు

### రాష్ట్రవ్యాప్తంగా పాల్గొన్న సర్పంచ్‌లుఓ

**హైదరాబాద్,డిసెంబర్ 27తెలుగు వెలుగు:**

పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని రేవంత్ రెడ్డి సర్కార్‌ను డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచ్‌లంతా మహాత్మా గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచ్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హైదరాబాద్ లంగర్‌హౌస్‌లోని బాపు ఘాట్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి తెలంగాణ సర్పంచ్‌ల సంఘం జాయింట్ యాక్షన్

వివరాలు 2లో

## నోరు తెరిస్తే సీఎం రేవంత్‌వి పచ్చి అబద్ధాలు

### బీసీల జనాభా ఎంతో తెలియకుండా రిజర్వేషన్ ఎలా ప్రకటిస్తారు : ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, డిసెంబర్ 27 తెలుగు వెలుగు:**



సీఎం రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు ఆడుతాడని, అందులో భాగంగానే ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చాడని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. బీసీల రిజర్వేషన్ పెంపుపై స్పష్టత ఇవ్వకుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి వీల్లేదని కవిత అన్నారు. ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయన్నారు.

వివరాలు 2లో

## మన్మోహన్ కేబినేట్‌లో పనిచేయడం అదృష్టం

### తెలంగాణతో ఆయనది ప్రత్యేక అనుబంధం

### రాష్ట్ర ఏర్పాటుకు సహకరించారని కెసిఆర్ ప్రకటన

### మన్మోహన్ అంత్యక్రియల్లో బిఆర్ఎస్ నేతలు

### ఘనంగా నివాళి అర్పించనున్న కెటిఆర్ బృందం

### కెసిఆర్ ఆదేశాలతో హస్తినకు పయనం



**హైదరాబాద్,డిసెంబర్27తెలుగు వెలుగు:**

మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు భారత రాష్ట్ర సమితి నేతలు హాజరు కానున్నారు. భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, పార్టీ ఎంపీలు, ప్రతినిధులు నివాళులర్పించనున్నారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు హాజరు కావాలని కేటీఆర్, ఎంపీలను ఆ పార్టీ అధినేత ఆదేశించారు. ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్టుగా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారన్నారు. ఆయనతో తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని కేసీఆర్ అన్నారు.

వివరాలు 2లో

తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిబింబం ప్రజల పక్షం

# సంపాదకీయం

### పివి దార్శనికతకు

## ప్రతిరూపం మన్మోహన్ సింగ్ !

పివి ప్రధాని కాకుండా ఉండివుంటే భారతదేశ గతి మరోలా ఉండేది. ఇప్పటిలా దేశం పరుగెత్తేది కాదేమో. ఆర్థిక సంస్కరణలతో దేశానికి పునాది వేసిన పివి...తన కార్యాచరణ కోసం నిపుణులైన వారిని ఆనాడు ఎంపిక చేసుకున్నారు. అలా ఎంపిక చేసుకున్న వారిలో అగ్రగణ్యులు మన్మోహన్ సింగ్. ఆర్థిక సంస్కరణ లకు బీజం వేయాలన్న లక్ష్యంతో పివి చాల లోతుగా ఆలోచించి నిర్ణయాలు తీసుకున్నారు. ఈ క్రమంలో ఆనాడు ప్రణబ్ ముఖర్జీ లాంటి వారిని కూడా కాదని ఆర్థిక శాఖను ఏరికోరి మన్మోహన్ సింగ్‌కు కట్టబెట్టారు. తన ప్రణాళిక మేరకు మన్మోహన్ మాత్రమే పనిచేయగల సమర్థుడని పివి నమ్మారు కాబట్టే ఆర్థిక సంస్కరణల రథం పరుగెత్తింది. ఆర్‌బిఐ గవర్నర్‌గా మాత్రమే..పెద్దగా ఎవ్వరికీ గుర్తింపులేని మన్మోహన్ ఆనాడు పివి కేబినేట్‌లో చేరడంతో ఆయన ప్రతిభ కూడా బయటపడింది. పివి ప్రధానిగా బాధ్యతలు చేపట్టే నాటికి దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉంది. విదేశీ బ్యాంకుల్లో బంగారం కుదువబెట్టారు. నిరుద్యోగం తాండవిస్తోంది. ఇవన్నీ బాగా ఆకళింపుచేసుకున్న నేతగా పివి నరసిహారావు ముందుగా దేశ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దాలన్న సంకల్పంతో తన కార్యాచరణను ప్రారంభించారు. అలా పివి తనకు చేదోడువాదోడుగా, రాజకీయ మకిలి అంటని మన్మోహన్‌ను ఎంచుకోవడం ఓ పెద్ద మైలురాయిగా చెప్పుకోవాలి. అలా పివి మార్గనిర్దేశనంలో మన్మోహన్ ఆర్థికమంత్రిగా తనవంతు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఆ సంస్కరణలే నేటికీ మనకు అన్నం పెడుతున్నాయి. పివి తీసుకుని వచ్చిన సంస్కరణలను ఆనాడు అంతా వ్యతిరేకించి నా.. ఇవాళ మనమంతా విదేశాల వైపు చూడగులుగుతున్నా..విదేశీ చదువులకు వెళు తున్నా, విదేశీ వస్తువులను కొనగలుగుతున్నా..అందుకు ఆనాటి సంస్కరణలే బీజం వేశాయి. అలా తొలిసారి మన్మోహన్ సింగ్ ఆర్థికమంత్రిగా 1991లో బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఆధునిక భారత్ వైపు అడుగులు వేయించిన 1991 బడ్జెట్‌పై మన్మోహన్ సింగ్‌కు సొంత పార్టీ నుంచి కూడా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ముఖ్యంగా ఎరువులు, పెట్రోల్, ఎల్‌పీజీ ధరలను పెంచడం చాలామంది ఎంపీలకు మింగుడు పడలేదు. కానీ, మన్మోహన్ మాత్రం ఆ వ్యతిరేకతను చాలా సున్నితంగా స్వీకరించారు. ఇదంతా ఆనాటి ప్రధానిగా పివి అంతరంగం నుంచి వచ్చిన నిర్ణయం. అందుకే నాటి ప్రధాని పీవీ నరసింహారావు కూడా సభ్యులను ఒప్పించే భారం మన్మోహన్ పై వేసి మౌనంగా ఉండిపోయారు. ఈనేపథ్యంలో మన్మోహన్ తోటి సభ్యులను ఒప్పించి.. మెప్పించి ముందడుగు వేశారు. ప్రధానిగా పీవీ నరసింహారావు బాధ్యతలు చేపట్టగానే.. ఆర్థికమంత్రిగా మన్మోహన్ సింగ్‌ను ఎంపిక చేశారు. ఈ నిర్ణయం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఎట్టకేలకు ఆయన 1991 జులై 24న గతంలో ఎప్పుడూ చూడని, భారత్ తలెత్తుకుని ముందుకు సాగేలా బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. తన బడ్జెట్‌లోని వివిధ అంశాలను మన్మోహన్ ఆనాడు మీడియాకు స్పష్టంగా వివరించారు. దానిని 'బ్జడెట్ విత్ హ్యూమన్ ఫేస్'గా అభివర్ణించారు. తీవ్ర విమర్శల మధ్య కూడా ఎరువులు, పెట్రోల్, ఎల్‌పీజీ ధరల పెంపును సమర్థించారు. మరోవైపు సొంత పార్టీ నేతల్లో వచ్చిన అసంతృప్తిని నాటి ప్రధాని నరసింహారావు గమనించి.. ఆగస్టు1న కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ మీటింగ్ ఏర్పాటుచేశారు. ఎంపీలు తమ ఆగ్రహం, అసంతృప్తిని బహిరంగంగా వెళ్లగక్కేందుకు అవకాశం ఇచ్చారు. వాటిని మన్మోహన్ నేరుగా ఎదుర్కొని సమాధానం చెప్పేలా నరసింహారావు మౌనంగా ఉన్నారు. ఈ సమావేశం 2, 3 తేదీల్లో ఇది సుదీర్ఘంగా కొనసాగింది. వాటిల్లో కూడా ప్రధాని పాల్గొన్నారు. ఈసందర్భంగా మన్మోహన్‌కు కేవలం మణిశంకర్ అయ్యర్, నాథూరామ్ మిర్ధా నుంచి మాత్రమే మద్దతు లభించింది. ఇది రాజీవ్‌గాంధీ ఆకాంక్షలకు తగినట్లు ఉందని నాడు అయ్యర్ వర్ణించారు. సభ్యులను శాంతపర్చేందుకు నాడు మన్మోహన్ ఎరువుల ధరల్లో స్వల్ప తగ్గింపును చేశారు. ఎల్‌పీజీ, పెట్రోల్ ధరల్లో మాత్రం రాజీ పడలేదు. మొత్తం మీద అన్ని పక్షాలను శాంతపరుస్తూనే.. ఎరువుల ధరలపై నియంత్రణ తొలగింపును కొనసాగించ గలిగారు. వాస్తవానికి బడ్జెట్ ప్రవేశపెట్టాల్సిన జులై నాటికి భారత విదేశీ మారకద్రవ్యం పూర్తిగా అడుగం టింది. దీంతో ఆ నెల ఆర్‌బీఐ తన వద్ద ఉన్న 41 టన్నుల బంగారాన్ని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ వద్ద కుదవపెట్టి విదేశీ మారక ద్రవ్యాన్ని తెచ్చుకొంది. ఇది కూడా కొన్నాళ్లు మాత్రమే దేశ అవసరాలు తీర్చగలదు. దీంతో పీవీ-మన్మోహన్ జోడీ వ్యతిరేకతను ఎదురీది దేశాన్ని సంక్షోభ సుడిగుండం నుంచి ఒడ్డుకు చేర్చింది. అలా ఒక్కో సంస్కరణతో ఆర్థికంగా భారత్‌ను బలోపేతం చేయడంతో పాటు..దేశాన్ని ప్రపంచ దేశాల సరసన నిలబెట్టే అతిపెద్ద కార్యక్రమం సాగింది. ఇవాళ మారుమూల గ్రామాలకు చెందిన వారు కూడా ఉన్నత చదువులకు విమానా లెక్కి వెళుతున్నారంటే అందుకు ఆనాటి ప్రధాని పివి దార్శనికత కారణం. ఆయన ఇచ్చన వెసలుబాటుతో మన్మోమన్ సింగ్ ఆర్థికరంగాన్ని బలోపేతం చేసేలా కార్యక్రమాల కు శ్రీకారం చుట్టారు. యూపీఏ హయాంలో 2004 నుంచి 2014 వరకు మన్మోహన్ సింగ్ దేశ ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ సమయంలో విపక్షాలు ఆయన్ను 'మౌన ప్రధానమంత్రి' అంటూ విమర్శలు చేశాయి. ప్రధానంగా నేటి ప్రధాని మోడీ ఈ విషయంలో ఓ అడుగు ముందుకు వేసి మౌనముని అంటూ విమర్శించారు. ఆర్థిక దివాళ అంటూ విమర్శలు చేశారు. అయితే మన్మోహన్ పదేళ్ల కాలం నాటి ఆర్థిక వ్యవస్థకు, నేడు మోడీ అనుసరిస్తున్న ఆర్థిక వ్యవస్థ తీరును పరిశీలిస్తే మనమంతా ఎక్కడ ఉన్నామో గమనించవచ్చు. ధరల పెరుగుదల, జిఎస్టీ పేరుతో పన్నుల భారం వంటివన్నీ చూస్తున్నాం. కానీ మన్మోహన్ కాలంలో జిడిపికి నేటి జిడిపికి తేడా గమనించవచ్చు. ద్ర్యోల్బణం, ధరల పెరుగుదల, పెట్రో ధరల సవారీ, నిరుద్యోగం, డాలర్ మారకం రేటు అన్నీ గమనిస్తే..మన్మోహన్ ఆర్థిక విధానాలు ఎంత బాగున్నాయో అర్థం చేసుకోవచ్చు. కానీ వీటిని అర్థం చేసుకోని వారు ఇద్దరు మాత్రమే ఉన్నారు. వారిలో ఒకరు ప్రధాని మోడీ, రెండోవారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాత్రమే. కాంగ్రెస్‌లో ఉన్నా మన్మోహన్ ఏనాడూ ఆర్థిక విధానాల నుంచి పక్కకు తొంగిచూడలేదనడానికి ఇదే నిదర్శనం. పివి- మన్మోహన్ నిర్ణయాలను పరికిస్తే నేటి మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు దిగదుడుపే.

# మన్మోహన్‌కు ప్రముఖుల నివాళి

మొదటి పేజీ తరువాయి

నా తరపున, దేశ ప్రజల తరపున శ్రద్ధాంజలి ఘటిస్తున్నా' అని మోదీ తెలిపారు. అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం ప్రకటించింది. మోడీ అధ్యక్షతన కేంద్ర కేబినేట్ అత్యవసరంగా సమావేశమై ఘనంగా నివాళి అర్పించింది. వారంపాటు సంతాపదినాలు ప్రకటించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. రాష్ట్రపతి భవన్ సహా అన్ని ప్రభుత్వ భవనాలపై జాతీయ పతాకాన్ని సగానికి అవనతం చేశారు. అటు ఏఐసీసీ ప్రధాన కార్యాలయంపైనా జాతీయజెండాను సగానికి దించారు. కాంగ్రెస్ పార్టీ కూడా వచ్చే ఏడు రోజుల పాటు కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకుంది. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గత రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా సేవలందించారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం వెల్లడించింది. ఆయన మృతికి సంతాప సూచికంగా 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు. శనివారం రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

### పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ మహాత్మాగాంధీ విగ్రహాలకు

# వినతి పత్రాలు

మొదటి పేజీ తరువాయి

కమిటీ వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం పాటుపడ్డ సర్పంచ్‌ల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కనికరించడం లేదన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా ఏడాది కాలంగా ఇబ్బందులకు గురి చేస్తుందని మండిపడ్డారు. పెండింగ్ బిల్లులను చెల్లించకపోవడంతో.. ఆర్థిక ఇబ్బందులు కొంతమంది సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. కొందరి సర్పంచ్‌ల కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల కోసం తీసుకొచ్చిన డబ్బులకు వడ్డీలు కట్టలేక వేధింపులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇక మాజీ సర్పంచ్‌లను మభ్యపెట్టకుండా.. వీలైనంత త్వరగా పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, ఉపాధ్యక్షుడు కేశబోయిన మల్లయ్య, గణేష్, నవీన్ కుమార్, పల్లె వెంకటేశం, సంఘం రాష్ట్ర నాయకులు ప్రణీత్ చంద్, బాషబోయిన ఉప్పలయ్య, లాగ్గాని రమేశ్, పూర్ణ చందర్ గౌడ్ రాష్ట్ర కమిటి తదితరులు పాల్గొన్నారు.

### మన్మోహన్ కేబినేట్‌లో పనిచేయడం

# అదృష్టం

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు వరకు మన్మోహన్ అందించిన సహకారం తెలంగాణ సమాజం ఎప్పటికీ మర్చిపోదు. తెలంగాణ కోసం పోరాడిన సమయంలో ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ అండగా నిలిచారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరిగింది. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో ఆయన అందించిన సహకారం మరువలేనది. తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్‌కు భారాస తరఫున ఘన నివాళులు' అని కేసీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు బీఆర్ఎస్ ముఖ్య నేతలు ఢిల్లీకి బయల్దేరారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాజ్యసభ ఎంపీలు, పలువురు నాయకులు శుక్రవారం సాయంత్రం ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు. ఆర్థిక సంస్కరణల పితామహుడు మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలోని పార్టీ ఎంపీలు, నాయకుల బృందం ఘన నివాళులర్పించనుంది. అంత్యక్రియల్లో పాల్గొని మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ నేతలు ఘనంగా వీడ్కోలు పలకనున్నారు. దేశ ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్ట్‌గా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారని కేసీఆర్ పేర్కొన్నారు. దాంతో పాటు తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం మన్మోహన్ సింగ్‌తో ఉంది. వారి కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన నాకు వారితో వ్యక్తిగత అనుబంధముంది. వారెంతో స్థితప్రజ్ఞత కలిగిన దార్శనికులు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు దాకా వారందించిన సహకారం తెలంగాణ సమాజం మరువదు. తెలంగాణ కోసం పోరాడుతున్న నాకు, టీఆర్ఎస్ పార్టీకి ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ వారు అండగా నిలిచారు. వారు ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో నాకు వారందించిన సహకారం మరువలేను. ఈ నేపథ్యంలో తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు అర్పించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. వారి కడసారి వీడ్కోలు సందర్భంగా అంత్యక్రియల్లో పాల్గొనాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను, ఎంపీలను ఆదేశించాను. ఈ మేరకు వారు హాజరుకానున్నారు అని కేసీఆర్ తెలిపారు.

# నిమ్స్‌లో ఓపీ సేవలు బంద్

**హైదరాబాద్, డిసెంబర్ 27తెలుగు వెలుగు:**

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి దేశమంతా నివాళులర్పిస్తోంది. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రి కూడా మన్మోహన్‌సింగ్‌కు నివాళులర్పించింది. అయితే మాజీ ప్రధాని మృతికి నివాళిగా శుక్రవారం ఓపీ(ఔట్ పేషెంట్) సేవలను నిలిపివేస్తున్నట్లు నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ బీరప్ప ప్రకటించారు. కేవలం ఎమర్జెన్సీ, క్యాజువలిటీ సర్వీసులు మాత్రమే పని చేస్తాయని పేర్కొన్నారు. ఓపీ సాధారణ సేవలు డిసెంబర్ 28 నుంచి అందుబాటులోకి వస్తాయని డాక్టర్ బీరప్ప స్పష్టం చేశారు. ఓపీ సేవలను ఆకస్మికంగా నిలిపివేయడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన తాము ఎక్కడ చూయించుకోవాలని ఆందోళన వ్యక్తం చేశారు. ఓపీ సేవలు బంద్ చేస్తున్నట్లు ఎలాంటి ప్రకటన చేయకపోవడం, ఇక్కడికి వచ్చాక సేవలు నిలిపివేసినట్లు తెలియడంతో రోగులు, వారి అటెండర్లు నిమ్స్ డాక్టర్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.




# మన్మోహన్‌కు రేవంత్ నివాళి

మొదటి పేజీ తరువాయి

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం భారతదేశ ప్రజలకు తీర్చలేనటువంటి లోటన్నారు. 1991లో పీవీ నరసింహారావు ప్రధాని మంత్రిగా ఉన్నప్పుడు మొట్ట మొదటిసారిగా మన్మోహన్ సింగ్‌ను ఆర్థిక శాఖ మంత్రి నియమించారని గుర్తు చేశారు. 15 టన్నుల బంగారాన్ని కుదవపెట్టి ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చారన్నారు. భారతదేశ ఆర్థిక పరిస్థితి కుదేలైన సమయంలో ప్రధానిగా పీవీ నరసింహారావు, ఆర్థిక శాఖ మంత్రిగా మన్మోహన్ సింగ్ వచ్చారని వెల్లడించారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి గల ముఖ్య కారకుడు మన్మోహన్ సింగ్ అని మల్లు రవి కొనియాడారు. ఆ ఐదు సంవత్సరాలు ఆర్థిక ఇబ్బందులను బయటపడి ప్రగతి పథంలో ముందుకు వెళ్ళిందన్నారు. మన్మోహన్ సింగ్ అంటేనే సంస్కరణలకు పెట్టింది పేరని.. దేశం ఒక మహా నేతను కోల్పోయిందన్నారు. మన్మోహన్ సింగ్ తీసుకువచ్చిన సంస్కరణల అడుగుజాడల్లోనే తదుపరి వచ్చిన ప్రధాన మంత్రులు నడుచుకున్నారని స్పష్టం చేశారు. ఆయనను గొప్ప ప్రధానిగా గుర్తించి సేవలను అందరూ తలచుకుంటున్నారన్నారు.

### తెలంగాణ టెట్ హాల్‌టిక్కెట్లు

# విడుదల

మొదటి పేజీ తరువాయి

జనవరి 2 నుంచి 20 వరకు జరిగే ఈ పరీక్షల హాల్‌టికెట్లను విద్యాశాఖ అధికారులు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు సెషన్- 1; మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు రెండో సెషన్ పరీక్షలు నిర్వహిస్తారు. జనవరి 2, 5, 11, 12, 19, 20 తేదీల్లో ఆరు రోజులు పేపర్ -2 పరీక్షలు జరగనుండగా.. జనవరి 8, 9, 10, 18 తేదీల్లో నాలుగు రోజులు పేపర్ -1 పరీక్షలు నిర్వహిస్తారు. నవంబర్ 7 నుంచి 20 వరకు టెట్‌కు దరఖాస్తులు స్వీకరించగా.. దాదాపు 2.75లక్షల మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ కు సంబంధించిన హాల్ టికెట్లను టీజీ టెట్ కన్వీనర్ శుక్రవారం సాయంత్రం విడుదల చేశారు. టెట్ రాతపరీక్షలను కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహించనున్నారు. ఉదయం సెషన్‌కు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 7.30 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నారు. మధ్యాహ్నం సెషన్‌కు హాజరయ్యే వారిని మ. 12.30 గంటల నుంచి అనుమతించనున్నారు. ఇక పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రం గేట్లను క్లోజ్ చేయనున్నారు. అంటే ఉదయం సెషన్‌లో ఉ. 8.45కు, మధ్యాహ్నం సెషన్‌లో 1.45 గంటలకు గేట్లను మూసివేయనున్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్‌తో పాటు బ్లాక్ లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్, గుర్తింపు కార్డుల్లో ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్, పాన్ కార్డు, ఓటర్ ఐడీని తీసుకెళ్లాలి. స్మార్ట్ వాచీలతో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు.

# ముంబై ఉగ్రదాడి కుట్రదారు

మొదటి పేజీ తరువాయి

అతనికి ఆరు నెలల జైలు శిక్ష విధించింది. అలాగే, 26/11 ముంబై టెర్రర్ దాడులకు ఆర్థిక సహాయం అందించడంలో హాఫీజ్ అబ్దుల్ రహ్మాన్ మక్కీ కీలక పాత్ర పోషించారు. దీంతో 2023లో మక్కీని ప్రపంచ ఉగ్రవాదిగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ప్రకటించింది. దీంతో అతడి ఆస్తులను జప్తు చేయడంతో పాటు ఆయన ప్రయాణాలపై ఆంక్షలు విధించింది. జూడి కార్యకలాపాల ముసుగులో మిలిటెంట్ కార్యకలాపాలకు నిధుల సమీకరణ చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారనే ఆరోపణలు రావడంతోనే ఈ చర్యలు తీసుకుంది.

### నోరు తెరిస్తే సీఎం రేవంత్‌వి

# పచ్చి అబద్ధాలు

మొదటి పేజీ తరువాయి

స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ పేర్కొన్నదని చెప్పారు. బీసీ సంఘాలతో హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. బీసీల జనాభా ఎంతో తెలికుండా హామీ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. జనాభాలో సగానికిపైగా బీసీలు ఉన్నారని చెప్పారు. కానీ 42 శాతం అని కాంగ్రెస్ ఎలా చెబుతుందో అంతుపట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండానే ఎన్నికలు నిర్వహిస్తారా.. అనే అనుమానాలు కలుగుతున్నాయని చెప్పారు. రిజర్వేషన్లు పెంచకుంటే ఎన్నికలు జరగనిచ్చేది లేదని స్పష్టం చేశారు. మండల కేంద్రాలు, జిల్లాల్లో నిరసన ప్రదర్శన చేస్తామన్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇచ్చిన తర్వాత, బీసీ జనాభాను వెల్లడించిన తర్వాతే ఎన్నికలపై ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు స్థానిక సంస్థల ఎన్నికల గురించి ప్రభుత్వం ఆలోచన చేయకూడదని చెప్పారు. సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా జనవరి 3న ఇందిరా పార్కు వద్ద భారీ సభను నిర్వహిస్తామన్నారు. జనాభా లెక్కల్లో కులగణన చేపట్టాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు ఏటా రూ. 20 వేల కోట్లు బడ్జెట్ కేటాయిస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పిందని విమర్శించారు.

### రూ.79 వేలు దాటిన బంగారం..

# అదే బాటలో వెండి..!

**తెలుగు వెలుగు ప్రతినిధి**



దిగుమతి దారులు, బ్యాంకర్ల నుంచి పెరిగిన గిరాకీతో అమెరికా డాలర్ మీద రూపాయి మారకం విలువ భారీగా పతనం, జ్యువెల్లర్ల నుంచి డిమాండ్ రావడంతో తిరిగి బంగారం, వెండి ధరలు పెరిగాయి. అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ పతనం కావడంతోపాటు జ్యువెల్లరీ వ్యాపారుల నుంచి కొనుగోళ్లకు మద్దతు లభించడం, ఉక్రెయిన్- రష్యా యుద్ధం, మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలు కొనసాగుతుండటంతో ఇన్వెస్టర్లకు బంగారం స్వర్గధామంగా కనిపిస్తున్నది. దీంతో దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు పెరిగిపోయాయి. దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ. 350 పుంజుకుని రూ. 79,200లకు చేరుకున్నది. గురువారం తులం బంగారం ధర 78,850 వద్ద స్థిర పడింది. శుక్రవారం 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ. 350 పెరిగి రూ. 78,800 పలికింది. ఇక వరుసగా నాలుగో సెషన్‌లో శుక్రవారం కిలో వెండి ధర రూ. 900 వృద్ధి చెంది రూ. 91,700లకు చేరుకున్నది. నాలుగు సెషన్లలో కిలో వెండి ధర రూ. 3,550 వృద్ధి చెందింది. నెలాఖరులో బ్యాంకర్లు, దిగుమతి దారుల నుంచి డిమాండ్ పెరిగిపోవడంతో డాలర్‌పై రూపాయి విలువ భారీగా పతనమైంది. శుక్రవారం ఫారెక్స్ మార్కెట్ ఇంట్రాడే ట్రేడింగ్‌లో అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ దాదాపు రెండేండ్ల రూ. 85.80లకు పతనమైంది. తిరిగి ఆర్బీఐ జోక్యంతో ట్రేడింగ్ ముగిసే సమయానికి 23 పైసల నష్టంతో రూ. 85.50 వద్ద స్థిర పడింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో గోల్డ్ కాంట్రాక్ట్ ఫిబ్రవరి డెలివరీ ధర రూ. 56 క్షీణించి రూ. 76,771లకు చేరుకున్నది. మార్చి డెలివరీ సిల్వర్ కాంట్రాక్ట్ కిలో ధర రూ. 27 పతనమై రూ. 89,609లకు చేరుకున్నది. కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ గోల్డ్ ధర 13.70 డాలర్లు పడిపోయి 2,640.20 డాలర్లు పలికింది. కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ వెండి ధర 0.74 శాతం పతనంతో 30.17 డాలర్లకు చేరుకుంది.

# భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి

## - మాజీ ఎంపీ నామ సంతాపం

వినయ విధేయత కలిగిన మహోన్నత వ్యక్తి మన్మోహన్ సింగ్ - మాజీ ఎంపీ నామ

భారత ఆర్థిక వ్యవస్థ పై తనదైన ముద్ర వేసిన నిబద్ధత గల నాయకుడు మన్మోహన్ సింగ్ - మాజీ ఎంపీ నామ

తెలుగు వెలుగు ప్రతినిధి



భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అకాల మరణం పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణం దేశానికి తీరని లోటు అని పేర్కొన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ పై తనదైన ముద్ర వేసిన నిబద్ధత గల నాయకుడు, విద్యావంతుడు వినయ విధేయత కలిగిన మహోన్నత వ్యక్తి మన్మోహన్ సింగ్ అని నామ కొనియాడారు. 15వ లోక్ సభ లో తాను టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత గా ఉన్న సమయం లో పలు విషయాలు పైన మన్మోహన్ సింగ్ ను నేరుగా కలిసి చర్చించడం తో పాటుగా, లేఖలు రాయడం జరిగిందన్నారు. 2010 లో తీవ్రమైన జల్, కీలా తుఫాను వలన అకాల వర్షాలు పడి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా వరి, పత్తి పంటలు దెబ్బతింటే ఆ రైతులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని లేఖ రాయడం తో పాటు, ప్రధాన మంత్రి సహాయనిధి ద్వారా ఉమ్మడి జిల్లాలో పలువురికి వైద్య ఖర్చులు కింద ఆర్థిక సహాయం మంజూరు చేయించడం జరిగిందన్నారు. నాడు టీడీపీ అధినేత చంద్రబాబు రైతులు కొరకు దీక్ష చేస్తుంటే ఈ విషయమై మన్మోహన్ సింగ్ ను కలిసి ఆయన దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ఆయన హాయంలోనే లోక్ సభ లో తెలంగాణ బిల్లు ప్రవేశ పెట్టినప్పుడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తాను తొలి ఓటు వేసాను అని, అంతే కాకుండా అనేక మార్లు వివిధ సమస్యలు పైన నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ను కలిసిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. మన్మోహన్ సింగ్ చూపించిన మార్గదర్శకత్వం భవిష్యత్ తరాలకు ప్రేరణనిచ్చేదిగా నిలిచిపోతుందని కొనియాడారు. ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించడంలో ఆయన పోషించిన పాత్ర అమోఘమని గుర్తు చేశారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడు సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం, పేదల సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టడం దేశ ప్రగతికి ఎంతో మేలు చేసిందని తెలిపారు. నేషనల్ రూరల్ హెల్త్ మిషన్, ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం వంటి అనేక ప్రజల ప్రయోజన పథకాల ద్వారా సామాజిక న్యాయాన్ని కొనసాగించారని ప్రశంసించారు. ఈ కష్టకాలంలో కుటుంబసభ్యులు మనోధైర్యంతో ఉండాలని, మన్మోహన్ సింగ్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు, మాజీ ఎంపీ నామ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. "మన్మోహన్ సింగ్ గారి జీవితం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని, దేశ అభివృద్ధి పట్ల ఆయన చూపిన కృషి చిరస్మరణీయంగా నిలుస్తుంది" అని నామ అన్నారు.

# ఎస్సీ వర్గీకరణ చేయాలి

## ఎమ్మార్పీఎస్ టీవీఎంఎస్పి ఇన్చార్జ్ మాసాని గోపాల్

వరంగల్ జిల్లా ప్రతినిధి

తెలుగు వెలుగు

వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశంలో ఇటీవల కాలంలో ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం కోర్టు సానుకూల తీర్పు ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ధోరణిపై పర్వతగిరి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ టీవీఎంఎస్పి ఇన్చార్జ్ మాసాని గోపాల్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వర్గీకరణ ధ్యేయంగా గత 30 ఏళ్లుగా పనిచేస్తున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మాదిగ దండోరా అనే నినాదంతో ఎన్నో ఆటుపోట్లను అవరోధాలను ఎదుర్కొని బహుజన అభివృద్ధికి కోసం పోరాడి సాధించుకునే దిశగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ అనేక పోరాటాలు ఉద్యమాలు చేశారని తెలుపుతూ వర్గీకరణ పోరాటం తుది దశకు చేరుకోవడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ధోరణిపై కృష్ణ మాదిగ ఆదేశ్ ఆదేశానుసారంగా ఫిబ్రవరి 3వ తేదీన జరిగే లక్ష డప్పులు వేల గొంతుకలు అనే నినాదంతో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని త్వరగా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని మాదిగ మాదిగ ఉపకులాలు నిర్వహించబోతున్నామని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ బిరు మహేందర్ మాదిగ మరియు బరిగెల బాబు మాదిగలు తెలిపారు ఈ



కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బొట్ల భాస్కర్ మాదిగజంగిలి బాబు మాదిగ తెలంగాణ అంబేద్కర్ సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జొన్న నరసన్న, మాదిగ మాజీ సర్పంచ్ చిన పాక శ్రీనివాస్, మాదిగ గోలి సుధాకర్ మాదిగ, జిల్లా ధర్మయ్య మాదిగ దెబ్బట నరసయ్య మాదిగ, మాసాని యాకూబ్ మాదిగ, జిల్లా కనకయ్య మాదిగ, జీడి గట్టయ్య మాదిగ, బోట్ల కనకరాజు మాదిగ, బొట్ల మధు మాదిగ, చిన్న పెల్లి శీనుమాదిగ, తాళ్ల రమేష్ మాదిగ, గారే జయరాజు మాదిగ, లక్ష డప్పులు వేయి గొంతుకలు సంస్కృతిక వర్ధన్నపేట ఇంచార్జ్ యాలాద్రి మాదిగ, డప్పు యుగేందర్ మాదిగ, డెక్క అశోక్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యాకయ్య మాదిగలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా క్రిస్మస్ సంబరాలు

తెలుగు వెలుగు ప్రతినిధి

సంగారెడ్డి 2024 డిసెంబర్ 27





సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం నమిలిమేట్ గ్రామంలో క్రిస్మస్ సంబరాలు పాస్టర్ దత్తురాజు గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని చిన్న, పెద్ద, స్రీలు,పురుషులు తారతమ్యం లేకుండా అందరూ రంగురంగుల బట్టలతో ముస్తాబై చర్చికి విచ్చేశారు. గ్రామ ప్రజలకు పాస్టర్ దత్తురాజు కోరే గారు క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పి క్రిస్మస్ యొక్క 7 ఆశీర్వాదాలు వివరించారు.అబ్రాహాము పొందిన ఆశీర్వచనము క్రీస్తు యేసు ద్వారా అన్యజనులకు కలుగుటకై, క్రీస్తు ఈ లోకంలోకి వచ్చెను - గలతీ 3:13యేసుక్రీస్తు ద్వారా మనకు దేవుడు ఇవ్వాలనుకున్న ఆశీర్వాదాలు ఏమిటి? క్రిస్మస్ సందర్భముగా ఏడింటిని చూద్దాము.1. తన తండ్రి కుమారులనుగా మనలను చేయుటకు ఆయన వచ్చాడు యోహాను 1:12,2. ఆయన పుట్టినప్పుడు పశువుల తొట్టిలో పెట్టబడినాడు గాని, ఆయన మనలను పచ్చికగలచోట్ల పరుండ చేయుటకువచ్చాడు - కీర్తన 23 : 23. సత్రంలో వారికి స్థలము లేదు లూకా 2:7. సర్వాధికారియైన ప్రభువు తలదాచుకునేందుకు ఈ లోకంలో స్థలము లేకుండెను కానీ పరలోకంలో విశ్వాసులకు స్థలము ఏర్పాటు చేయుటకు వెళ్ళాడు.4. ఆయన రాత్రివేళ పశువుల శాలలో వెలుతురు సరిగా లేని స్థలములో పుట్టాడు కానీ, ఆయన ఈ లోకానికి వెలుగైయున్నాడు. - యోహాను 1: 9. పాపమనే చీకటిలో నుండి మహిమగల తన వెలుగులోకి తెచ్చాడు. మనలను వెలుగుగా చేశాడు.5. ఆయన పుట్టినప్పుడు పొత్తిగుడ్డల్లో చుట్టబడ్డాడు. కీర్తనాకారుడు ఈ విధంగా వివరిస్తున్నాడు. వస్త్రమువలె వెలుగును నీవు కప్పుకొని యున్నావు. - కీర్తన 104:2 మహాత్మ్యమును ప్రభావమును ధరించియున్నావు - కీర్తన 104: 1. మనకు రక్షణ, నీతి, ఆనందమను వస్త్రములను ధరింపచేయుటకు వచ్చాడు.6. అందరూ ఎదురుచూచునట్లు ఆయన రాజభవనములో జన్మించలేదు కానీ ఒక వడ్లవాని ఇంటిలో పుట్టాడు. అవును 2వ కొరింథీ 8:9 లో పౌలు - ఆయన ధనవంతుడైయుండియు మీరు తన దారిద్ర్యము వలన ధనవంతులు కావ మీ నిమిత్తము దరిద్రుడాయెను అన్నాడు.7. ఆయన పశువుల శాలలో దుర్గంధము వచ్చే చోట జన్మించాడు కానీ క్రీస్తు మిమ్మును ప్రేమించి, పరిమళ వాసనగా ఉండుటకు మన కొరకు తన్నుతాను దేవునికి అర్పణముగాను బలిగాను - అప్పగించుకొనెను - ఎఫెసీ 5 : 2 పాస్టర్ గారి వాక్యం అనంతరం చిన్నచి పిల్లల డ్యాన్సులతో చర్చి ఆవరణ కన్నుల పండుగ కమనీయంగా, ఆకర్షణీయంగా కనబడ సాగింది. తదుపరి కేక్ కట్ చేసి పాస్టర్ దత్తు రాజు గారు చిన్న, పెద్ద అందరికీ కేకు తిన పెట్టడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన శేరి సతీష్ రెడ్డి

తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన క్యాంపు కార్యాలయంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. వారు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని అన్నారు.మన రాష్ట్ర ఆవిర్భావానికి కృషిచేసిన మహానుభావుడని పేర్కొన్నారు. దేశానికి సేవ చేయడానికి తన జీవితాన్ని అంకితం చేసిన నాయకులు అతను తన జ్ఞానం మరియు భారతదేశ ఆర్థిక అభివృద్ధికి చేసిన అమూల్యమైన కృషి ఎల్లప్పుడూ గుర్తుండిపోతారన్నారు.మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేస్తున్నట్లు శేరి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బి సంజీవరావు, లక్ష్మీనారాయణ, రేష్మ, రాజా ముదిరాజ్, శ్రీధర్ చారి, బాబురావు, రామకృష్ణారెడ్డి, సూరిబాబు, దుర్గా, తదితరులు పాల్గొన్నారు.



# భారత మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ హఠాత్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు...

## మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి

తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

భారత దేశ మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ హఠాన్మరణంతో కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, ఒక మంచి నాయకుడిని కోల్పోయిందని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాలానగర్ డివిజన్ లోని ప్రశాంత్ నగర్ లో ఏర్పాటు చేసిన మెన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ ఆర్థిక వ్యవస్థను ఒక గాడిన పెట్టిన మహోన్నత నేత మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత నేత బందీగ నర్సింహ, ఫిషర్ మెన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, కూకట్పల్లి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సలీం, బాలానగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్షాద్ సోను, ఎం.శ్రీనివాస్, నరేష్, ఆలీమ్, ఖాదర్, రుక్ మొద్దీన్, అక్రమ్, జమీర్, శంకర్ గౌడ్, సోహెల్, జమీల్, ముస్తఫా, లక్ష్మణ్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



# పదూనెట్టాం ధర్మశాస్త మాహా పడి పూజ అత్యంత వైభవంగా ముగిసిన

## -రావుల చంద్రశేఖర్ రెడ్డి సహకారముతో

## -గురుస్వామి నందిమల్ల అశోక్ అధ్వర్యంలో

వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 27 తెలుగు వెలుగు న్యూస్,

వనపర్తి మండల పూజ సందర్భంగా అయ్యప్పస్వామి దేవాలయం రాజానగరం నందు పదూనెట్టాంబడి పూజ భక్తుల పారవశ్యం స్వాముల శరణాలతో అత్యంత వైభంగా ముగిసింది రావుల చంద్రశేఖర్ రెడ్డి సహకారముతో నందిమల్ల శారద అశోక్ దంపతులు పూజలు నిర్వహించారు.ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని రాబోయే నూతన సంవత్సరం అందరికీ శుభంగా ఉండాలని కోరుకుంటూ అత్యంత భక్తిశ్రద్ధలతో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తుల నృత్యాల,పాటలతో స్వామిని కొలుస్తూ నందిమల్ల అశోక్ గురుస్వామి కన్నేస్వామి సత్యం పడివెలిగించి స్వామి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయకమిటి ఆధ్వర్యములో భక్తులకు అల్పాహారం అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నగేష్,గట్టు వెంకన్న ప్రధాన అర్చకులు రమేష్ శర్మ గురుస్వాములు ముత్తు కృష్ణ నరేందర్ కృష్ణ సాగర్ నందిమల్ల అశోక్ బీచుపల్లి యాదవ్ వెంకటేష్ నాగరాజు చీర్ల జనార్ధన్ సాగర్ గాయకులు అనిల్ స్వామి సత్యం తదితరులు పాల్గొన్నారు.





### గుల్లం మచెందారు గారు మీరు చేసేది

# ఏ మాత్రం కరెక్ట్ కాదు

### నాగల్ గిద్ద మండలం బిఆర్ఎస్ యువనాయకులు సల్మాన్

**తెలుగు వెలుగు ప్రతినిధి**



నాకు ఎలాంటి పార్టీతో సంబంధం లేదు ప్రత్యక్షంగా వచ్చాను అంటూనే గులాబిల ఫ్లెక్సీ ఫొటో ఫోజో లో దిగినవ్ అయినా పర్లేదు కానీ ఎంతో అభివృద్ధి చేసి రెండు సార్లు ఎమ్మెల్యే గా ప్రజలకు సేవాలాందించిన గౌరవ మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారి ఫోటో లు లేకపోవడం మేము తీవ్రంగా ఖండిస్తున్నాం ఒక రకంగా అది స్థానిక మాజీ ఎమ్మెల్యే గారిని,పార్టీని అవమానించిన వాళ్ళు అవుతారు ఇది ఇలాగే కొనసాగితే ఎక్కడికి అక్కడ నిలదీస్తాం తస్మాత్ జాగ్రత్త ఓడిపోయను అనేది దృష్టిలో పెట్టుకోకుండా ఇంకా ప్రజల్లో తిరుగుగుతున్నారు ఎన్నో సేవలు చేస్తున్నారు ఓడిపోయిన మరుక్షణం ఇంట్లో కాలు మీద కాలువేసుకుని పడుకోలేదు ఇది గమనించండి మానవత్వపు ఛాయలలో నడిచే ఓ అరుదైన వ్యక్తి వ్యక్తిత్వం అతనిది ఓ నాటి పరిచయకాలం తనది ! ఓ విభిన్నామైన ప్రకృతి ప్రేమకావ్యం అయన సొంతం!అడుగడుగునా సమాజ అనైతిక శైలిని ప్రశ్నించే నైతిక ఆలోచన సరళి అతనిది !సమాజ కుటిలత్వాన్ని నిలదీసే సమసమాజ ఉన్నతీకరణలతో కూడుకున్న చర్యల ప్రతిస్పర్శ అతనిది !ప్రతీచోట అన్యాయాలు పేరుకుపోతున్న దృశ్యకావ్యానికి ఓ అదృశ్యపు ఆలోచన మేల్కొలుపు అతనిది !నిర్లజ్జలతో కూడుకొని బ్రకుతున్న ఈ సమాజానికి ఓ మార్పులతో కూడుకున్న విప్లవాన్ని ప్రవేశపెట్టాలనే దృఢసంకల్పం అతనిది! దినమైన గుండెలను తాను ఎప్పుడు పలకరిస్తు ప్రజల గుండెల్లో నిలిచినా మహానుభావుడిగా చూస్తాం అలాంటి వ్యక్తి వ్యక్తిత్వని దెబ్బతీసే పనులు చేస్తే చూస్తూ ఊరుకోం ఇంతకుముందులాగే మధుర క్షణన్ని మళ్ళీ చూడాలని ఆశతో ఉన్నాము అభిమానిగ వస్తే ఆహ్వానిస్తాం అవమానిస్తే నిలదీస్తాం నీకర్థైనా గులాబొళ్ళం

# సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ ఆపడం సరికాదు

### గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

బహుజన వీరుడు సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణను రాజకీయ కోణంలో ఆపాలనుకోవడం సరైంది కాదని గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్ అన్నారు. రాయపర్తి మండలంలోని మైలారంలో ఇటీవల ఏర్పాటు చేసిన సర్దార్ సర్వయి పాపన్న విగ్రహావిష్కరణకు కొందరు కావాలని అడ్డు పడుతున్నారని ఇలా చేస్తే గౌడ కులస్తులు ఊరుకునేదిలేదన్నారు. శుక్రవారం మైలారం లో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బహుజనుల రాజ్యాధికారం కోసం వారిని ఏకం చేసి నైజాం ప్రభుత్వాన్ని ఎదిరించి గోల్కొండ కోటపై జెండా ఎగరవేసిన సర్వాయి పాపన్న చరిత్ర గొప్పదన్నారు. ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే అడ్డుకోవాలని చూడడం సరికాదన్నారు. ఓ మంచి సమయం చూసి ఆవిష్కరణ చేస్తామన్నారు. జనాభాలో అధికంగా ఉన్న గౌడ కులస్థులు ఏక తాటిపైకి వచ్చి తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా నాయకులు పట్టాపురం ఏకాంతం గౌడ్,శ్రీనివాస్ గౌడ్, వెంకటేశ్వర్లు గౌడ్, మండల అధ్యక్షులు రంగు కుమార్, గ్రామ అధ్యక్షులు కోల కొంరయ్య, ఉపాధ్యక్షులు జనగాం శ్రీనివాస్, కార్యదర్శి కోల అనిల్, యాకయ్య, కోల సంపత్, లక్ష్మణ్, కోల కుమార్, కోల పున్నం తదితరులు పాల్గొన్నారు.



# వినియోగదారుల రక్షణకు ప్రభుత్వం కీలక చర్యలు..

### ఏఐ ద్వారా మోసాలకు అడ్డుకట్ట

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీ రంగంలో ఏఐ సృష్టిస్తున్న సంచలనాలు అందిరికీ తెలిసిందే. ముఖ్యంగా ఏ అవసరం వచ్చినా సాఫ్ట్‌వేర్ కంపెనీ ఏఐ టూల్స్‌నే ఆశ్రయిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వినియోగదారులను ఈ-కామర్స్ మోసాల నుంచి రక్షించడానికి భారతదేశ ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంది. ఏఐ టూల్స్ ద్వారా మోసాలకు అడ్డుకట్ట వేయనుంది.ఆహార, వినియోగదారుల వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి వినియోగదారుల రక్షణను బలోపేతం చేయడానికి అనేక రక్షణ చర్యలను తీసుకుంటున్నట్లు ఇటీవల ప్రకటించారు. ఇందులో ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా హెల్ప్‌లైన్, మోసపూరిత మార్కెటింగ్ పద్ధతులను గుర్తించే సాధనాలు అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. ముఖ్యంగా ప్రధాన ఈ-కామర్స్ కంపెనీలు ఆన్‌లైన్ షాపింగ్ భద్రతను పెంచే విధంగా ఈ చర్యలు తీసుకున్నారు. ఏఐ ఎనేబుల్డ్ నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్, ఈ-మ్యాప్ పోర్టల్, జాగో గ్రాహక్ జాగో మొబైల్ అప్లికేషన్ వంటి నూతన వినియోగదారుల రక్షణ చర్యలను ప్రభుత్వం రూపొందించింది. దీంతో ప్రముఖ కంపెనీలైన రిలయన్స్ రిటైల్, టాటా సన్స్, జొమాటోతో సహా ప్రముఖ ప్లాట్‌ఫారమ్‌లు ఈ భద్రతా చర్యలను తమ యాప్స్‌లో అందిస్తామని పేర్కొన్నారు. వినియోగదారుల వివాదాల పరిష్కారాన్ని వేగవంతం చేయడంలో గణనీయమైన పురోగతి సాధించామని జాతీయ వినియోగదారుల దినోత్సవ కార్యక్రమంలో మంత్రి జోషి అన్నారు.ఈ ఏడాది జనవరి నవంబర్ మధ్య జాతీయ కమిషన్‌లో దాఖలైన 3,628 కేసులలో 6,587 కేసులను దేశంలోని త్రీ-టైర్ వినియోగదారుల కోర్టు వ్యవస్థ ద్వారా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో పరిష్కరించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన ఈ-దాఖిల్ పోర్టల్ 2020లో ప్రారంభించారు. జూన్ 2023లో దేశవ్యాప్తంగా విస్తరించారు. కర్ణాటక, పంజాబ్ మరియు రాజస్థాన్ వంటి రాష్ట్రాలతో పాటు అనేక జిల్లాల్లో ఆన్‌లైన్ ఫిర్యాదుల కోసం 100 శాతం స్వీకరణను సాధించింది.పెరుగుతున్న ఈ-కామర్స్ కొనుగోళ్లు ప్రజలను ఆకర్షిస్తున్నప్పటికీ, వినియోగదారుల భద్రత, మోసాలకు అడ్డుకట్ట వేయడమే తమ లక్ష్యమని మంత్రి జోషి పేర్కొన్నారు. ముఖ్యంగా సరోగేట్ ప్రకటనలను నియంత్రించేందుకు ఇటీవల వినియోగదారుల రక్షణ అథారిటీ (సీపీపీఏ) కొత్త మార్గదర్శకాలను రూపొందిస్తుంది. ఇప్పటికే ఉన్న నిబంధనలను పాటించని 13 కంపెనీలకు నోటీసులు జారీ చేసిందని, వినియోగదారుల రక్షణే ముఖ్యమని వివరించారు



### ఆర్థిక సంస్కరణలకు ఆధ్యుడు

# మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్

### జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకంలి

### జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్

**వరంగల్ జిల్లా ప్రతినిధి**

**తెలుగు వెలుగు**



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలో భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు , జాతీయ జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ మాట్లాడుతూ భారతదేశాన్ని ఆర్థిక సంక్షోభం నుండి కాపాడిన ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడిగా పేరున్నా గొప్ప ఆర్థికవేత్త భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం చాలా బాధాకరమని ఆయన జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆర్బిఐ గవర్నర్గా ఆర్థిక శాఖ మంత్రిగా ఈ దేశానికి ప్రధానిగా విదేశానికి సేవలు అందించడం జరిగిందని ప్రధానమంత్రి కాలంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం సమాచార హక్కు చట్టం విద్యా హక్కు చట్టం లాంటి ఎన్నో చట్టాలను తయారు చేసిన ఘనత మన్మోహన్ సింగ్ కి చెందుతుందని అన్నారు. ఇలాంటి గొప్ప నాయకుడికి భారత ప్రభుత్వం భారత దేశ అత్యున్నత గొప్ప పురస్కారమైనా భారతరత్న తో ఆయనను గౌరవించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో మాదిగ ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మిద్దపాక రవీందర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మరిపట్ల అంజయ్య, మాదిగ రాజ్యాధికార పోరాట సమితి రాష్ట్ర నాయకులు ఈరల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గం ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జనగాం చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాకోబు నాయక్, సంకినేని సుధాకర్, రమేష్, యువజన నాయకులు వినయ్, రాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతితో భారతదేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయింది...

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

ఆర్థిక సంస్కరణలతో దేశ భవిష్యత్తును ఉత్తమంగా తీర్చిదిద్దిన పరిపాలనా దక్షుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం చాలా బాధాకరం అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు.భారత దేశ మాజీ ప్రధాని డా. మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలియచేస్తూ శుక్రవారం గాంధీ భవన్ లో మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి సత్యం శ్రీరంగం, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు టి. కుమార్ రావు, ప్రధాన కార్యదర్శులు చరణ్ కౌశిక్ యాదవ్, జగదీష్ తదితరులు నివాళులు అర్పించారు. అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణలతో దేశ భవిష్యత్తును ఉత్తమంగా తీర్చిదిద్దిన పరిపాలనా దక్షుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం చాలా బాధాకరం అన్నారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా, వాణిజ్య మంత్రిత్వశాఖ సలహాదారుగా, ఆర్థికశాఖ ప్రధాన సలహాదారుగా, ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం ఛైర్మన్‌గా, ఆర్బీఐ గవర్నర్‌గా, ప్రధాని సలహాదారుగా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిటీ ఛైర్మన్ వంటి బాధ్యతలు నిర్వహించారని కొనియాడారు. దేశాన్ని సుదీర్ఘకాలం పాలించిన ప్రధానుల్లో ఒకరని దేశ ఆర్థిక చరిత్రనే మలుపు తిప్పిన నాయకుడని, చారిత్రాత్మకమైన ఎన్నో పథకాలు మన్మోహన్ సింగ్ హయాంలోనే రూపుదిద్దుకున్నాయని, జాతీయ ఉపాధి హామీ పథకం ఆయన హయాంలోనే పురుడుపోసుకుందని అన్నారు. విద్యాహక్కు చట్టం, సమాచారహక్కు చట్టం, జాతీయ ఆహార భద్రతా చట్టం, ఆధార్ కార్డు, వివిధ పథకాల్లో లబ్ధిదారులకు ప్రత్యక్ష నగదు బదిలీ వంటి విధానాలను ఆయన సర్కారే అమలు చేసిందన్నారు. మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలకుగాను భారత ప్రభుత్వం ఆయనను పద్మ విభూషణ్ పురస్కారంతో సత్కరించిందని అన్నారు. మన్మోహన్ సింగ్ మృతితో భారతదేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని, మన్మోహన్ సింగ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నామని సత్యం శ్రీరంగం అన్నారు.




## దేశాభివృద్ధికి మన్మోహన్ సింగ్ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే కారణం...

### బండి రమేష్

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

భారతదేశం నేడు ఆర్థికంగా ఇంత పటిష్టంగా ఉండటానికి కారణం నాడు ప్రధానిగా ఆర్థిక మంత్రిగా రిజర్వు బ్యాంకు గవర్నర్గా డాక్టర్ మన్మోహన్ సింగ్ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే కారణమని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల విచార%శీ% వ్యక్తం చేస్తూ బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి 0 బండిరమేష్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థిక వనరులు పూర్తిగా అడుగంటి పోయిన పరిస్థితుల నుండి దేశం ఆర్థికంగా సగర్వంగా తలెత్తుకునే స్థాయికి చేరడం వెనక మన్మోహన్ సింగ్ కృషి ఎంతో ఉందన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని కోరుకుంటున్నట్లు రమేష్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షురాలు, మార్కెట్ కమిటీ మెంబర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అధ్యక్షులు మరియు బ్లాక్ అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యుఐ నాయకులు, మైనార్టీ నాయకులు, ఎస్సీ సెల్ మరియు బీసీ సెల్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మన్మోహన్ సింగ్ గారి మృతి దేశానికి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో. కంకోల్ గ్రామంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారి మృతి పట్ల నీవాళ్ళు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యుడు రమేష్ యాదవ్ మాట్లాడుతూ. మన్మోహన్ సింగ్ గారి మృతి దేశానికి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు ఆయన తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణాలు దేశానికి ఎంతో ఉపయోగపడ్డాయి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి ఏర్పడడానికి ఎంతో కృషి చేశాడు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రభు ఎండి ముఖిమ్ మోయిన్ రమేష్ సుధాకర్ అబ్దుల్ పాల్గొన్నారు



## నేటి నుండి కూకట్పల్లి వివేకానంద నగర్ శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం 33వ వార్షికోత్సవ వేడుకలు...

### వివిధ రకాల పూల అలంకరణతో రంగురంగుల విద్యుత్ దీపాలతో

### అందంగా ముస్తాబైన అయ్యప్ప దేవాలయం...

### ఆలయ కమిటీ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు యామిని దంపతులచే నాలుగు రోజులపాటు ప్రత్యేక పూజలు, పూజా కార్యక్రమాల్లో పాల్గొననున్న ప్రముఖులు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని వివేకానంద నగర్ లో గల శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం 33వ వార్షికోత్సవ వేడుకలు శనివారం నుండి ప్రారంభం కానున్నాయి. గత 33 సంవత్సరాలుగా అయ్యప్ప స్వామి దేవాలయం వార్షికోత్సవ వేడుకలో ఘనంగా జరుగుతూ వస్తున్నాయి. ఈ సంవత్సరం కూడా అత్యంత వైభవంగా కన్నుల పండుగ నిర్వహించేందుకు ఆలయ కమిటీ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు నేతృత్వంలో ఆలయ ప్రాంగణాన్ని వివిధ రకాల పూలతో పాటు వివిధ రంగుల్లో విద్యుత్ దీపాల అలంకరణతో ముస్తాబు చేశారు. దివంగత నేత కీర్తిశేషులు వడ్డేపల్లి నర్సింగరావు దివ్య ఆశీస్సులతో కూకట్పల్లి వివేకానంద నగర్ లో నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం 33వ వార్షిక పూజ మహోత్సవ కార్యక్రమాలు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా మాన్యశ్రీ అరుణ్ గురు స్వామి కరకములచే ఈనెల 28 29 30 31 వ తేదీలలో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు యామిని దంపతులచే ప్రతిరోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. నాలుగు రోజులపాటు జరిగే ప్రత్యేక పూజ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా స్థానిక పార్లమెంటు సభ్యులు, ఎమ్మెల్యేలతో పాటు వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు, కార్పొరేటర్లు పెద్ద ఎత్తున హాజరుకానున్నారు. ప్రతిరోజు ఉదయం 5 గంటల నుండి ఆలయ ప్రాంగణంలో గణపతి హోమం నుండి ప్రారంభమై మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమం తో పాటు సాయంత్రం స్వామివారి ఊరేగింపు, అంబారీపై శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ప్రత్యేక ఊరేగింపు కార్యక్రమాలు జరగనున్నాయి. ఆలయ కమిటీ ప్రధాన అర్చకులు యోగేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిరోజు పూజా కార్యక్రమాలు జరుగుతాయని కూకట్పల్లి పరిసర ప్రాంతాల ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ నిర్వాహకులు దర్శన్ రావు విజ్ఞప్తి చేశారు.







# ఈ పాపానికి బాధ్యులు ఎవరు ?

## తలా పాపం తిలపిరికెడు !

(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)

రోడ్డు ప్రమాదంలో ఐదు ఆవులు మృతి గంగాపురి సమీపంలో జరిగిన సంఘటనఅందర్నీ కంటతడి పెట్టించిన వైనం ముక్కోటి దేవతా స్వరూపమే గోమాత గోవుల రక్షణకు చెర్యలేవి గోమాత ను రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉంది గోవులను వదులుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి ప్రత్యేక్ష దైవంగా పూజించపడే గోవుల సంరక్షణ విషయంలో ఇటు యజమానులు అటు ప్రభుత్వాలు నిర్లక్షంగా వ్యవహరిస్తుండడం గోవుల పాలిట శాపంగా మారింది. గురువారం ఉదయం మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురి సమీపంలో వాహనం ఢీకొనడంతో ఐదు ఆవులు మృతి చెందిన సంఘటన చూసిన వారందరికీ కంటతడి పెట్టించింది. హృదయాన్ని కలిసి వేసే ఈ సంఘటనకు గో యజమానులు, మున్సిపల్ పాలకులు, వాహనదారుడు ముగ్గురుని బాధ్యులుగా "తలా పాపం తిల పిరికేడు" అన్న చందంగా ప్రజలు భావిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు అయ్యో పాపం అనే వారే తప్పితే కఠిన చర్యలు తీసుకోవడంలో సంబంధిత శాఖలు ముందుకు వెళ్లకపోవడం గో యజమానుల ఆగడాలకు ఊతమిచ్చినట్లు అవుతుంది. సమీప ప్రాంతంలోని సీసీ కెమెరాలు పరిశీలించి ఈ ప్రమాదానికి కారణమైన వాహనదారున్ని కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు. ఇలాంటి ప్రమాదాలు మరొక్కసారి జరగకుండా ముఖ్యంగా మున్సిపల్ పాలకులు అధికారులు నితిష్టమైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గోమాతను ఎంతో పవిత్రంగా భావించే (పూజించే) మన దేశంలో గోవులకు ఈ దుస్థితి నెలకొనడం శోచనీయం. గోవులు రోడ్ల పైన అన్నమో రామచంద్రా అంటూ పడిగాపులు గాస్తుండడం అందరినీ కలిచి వేస్తుంది. హొటల్ వద్ద, టీ కొట్టుల వద్ద, ఆసుపత్రుల వద్ద, ప్రయాణ ప్రాంగణాల వద్ద, ఎక్కడ భోజనాలు జరుగుతుంటే అక్కడ నడిరోడ్లపై పచార్లు కొడుతూ గోవులు కాలం వెలదీస్తున్నాయి. గోవుల యజమానులు ఉదయం పాలు పితుక్కుని దర్జాగా బయటికి వదిలి పెడుతున్నారు. వాటి సంరక్షణ పై ఎలాంటి బాధ్యత తీసుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా పేర్కొనవచ్చు. స్థానిక మున్సిపాలిటీ గ్రామపంచాయతీ వారు గోమాత యజమానులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో వారు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారు. బజార్ల పై గోవులు కనపడితే వాటిని బంజర్ దొడ్లలకు గాని లేదా గోశాలకు గాని తలిస్తే గో యజమానుల నిర్లక్ష్యాన్ని అరికట్టిన వారవుతారని మున్సిపల్ పాలకులు గ్రహించకపోవడం శోచనీయం. కొందరు మాత్రం గోవులను చేరదీసి వాటికి పౌష్టికాహారాన్ని అందిస్తుండడంతో అవి ఉదయాన్నే యజమాని ఇంటి నుండి సరాసరి వారి ఇంటి వద్దకు వచ్చి పుష్టిగా వారు పెట్టిన పదార్థాలలో ఆరగించి వెళుతున్నాయి. గోవులు ఘోషించిన నాడు మానవుని మొనగాడకే ప్రమాదం వాటిల్లే పరిస్థితులు ఏర్పడతాయని ప్రతి ఒక్కరూ గ్రహించాలి. నడిరోడ్లపై సంచరిస్తున్న గోవులను కొందరు దుర్మార్గులు వాటిని చంపుకో తినే ప్రయత్నం చేస్తున్నారు. అంతేకాకుండా గో వద కేంద్రాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గోవులు ప్రకృతికి ఒక వరం లాంటివి. సమాజంలో ఉన్న ధనవంతులు, రాజకీయ నాయకులు, చట్టం,







న్యాయవ్యవస్థ వారి వారి పరిధిలో గో సంరక్షణపై త్రికరణ శుద్ధితో పనిచేస్తే గోవులు ఎదుర్కొంటున్న ఈ దుస్థితిని పూర్తిగా మార్చి వేయవచ్చని గోమాత ప్రేమికుల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గో సంరక్షణకై ఎన్ని చట్టాలు తీసుకువచ్చినా అవి కింది స్థాయిలో అమలు కాకపోవడం స్థానిక ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యానికి దర్పణం పడుతుంది. ఇప్పటికైనా స్థానికంగా ఉన్న గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు గో సంరక్షణకై ప్రత్యేక చర్యలు చేపట్టి, గోమాత యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి చర్యలు చేపడితే తప్ప ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ప్రతినిత్యం చట్ట సభల్లో ఎన్నో చట్టాలు తీసుకువస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గోవుల సంరక్షణకై పగడ్బందీగా కట్టుతిట్టమైన చట్టాలు తీసుకువచ్చి గోవులను రక్షించాలనిప్రజలు కోరుతున్నారు.

## భారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల సంతాపం వ్యక్తం చేసిన సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్

(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)



సామాన్య కుటుంబంలో జన్మించి అసామాన్య విజయాలు సాధించిన మహా జ్ఞాని మనమోహన్ సింగ్ మొదట ప్రధానమంత్రి పివి నరసింహా రావు మంత్రి వర్గంలో ఆర్థికశాఖ మంత్రిగా సంస్కరణలను అమలుచేసి దేశం అభివృద్ధి పథంలో నడవడానికి పునాదులు వేశారు. ఆయన పొలిటీషియన్ అసలే కాదు. ఆయన ఒక ఆర్థిక శాస్త్ర వేత్త దేశానికి ప్రధాన మంత్రి అయితే పాలన ఎట్లా ఉంటాదో నిరూపించి మహనీయుడు. 2004 నుండి 2014 వరకు భారతదేశ ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ భారతదేశ ప్రగతికి తోడ్పడ్డారు. పేదల కోసం ఎన్నో' సంక్షేమ పథకాలను అమలు చేశారు. వారి మరణం దేశానికి తీరని లోటు.మన్మోహన్ సింగ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు...

## ఎ,ఐ,టి,యు,సి అధ్వర్యంలో.సదాశివపేట మండల ఆటో యూనియన్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట)

అధ్యక్షులుగా .వడ్ల శేఖర్ ఉపాధ్యక్షులుగా పట్ల ప్రభు కార్యదర్శిగా ఎండి ఇస్మాయిల్ సహ కార్యదర్శులుగా శేఖర్ గౌడ్ బ్రహ్మం కోశాధికారిగా వీరన్నలు ఎన్నికయ్యారు వీరందరిని సదాశివపేట ఎ,ఐ,టి,యు,సిమండల అధ్యక్ష కార్యదర్శులు చిల్లపల్లి శంకరప్ప ముంగి రమేష్ సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా శంకరప్ప మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆటో కార్మికులకు ఎలాంటి న్యాయం జరగలేదు ఈ ఎస్ ఐ పి ఎఫ్ కావాలని అనేకసార్లు డిమాండ్ పెట్టినప్పటికీ ఏ ప్రభుత్వం కూడా ఆదుకోవడానికి ప్రయత్నించలేదు అందుకే ఎర్రజెండా నాయకత్వం ఉన్న ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో వీరి సమస్యలు పరిష్కార కోసం పోరాడుదాం అన్నారు.



## భారత దేశం ప్రపంచ ఆగ్ర దేశలతో పోటీ పడేలా తన దైన ముద్ర వేసిన మాజీ భారత ప్రధాన మంత్రి డా. మన్మోహన్ సింగ్

సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి ప్రతిని



దేశ ఆర్థిక,పరిపాలన రంగంలో అనేక సంస్కరణలు తెచ్చి భారత దేశం ప్రపంచ ఆగ్ర దేశలతో పోటీ పడేలా తన దైన ముద్ర వేసిన మాజీ భారత ప్రధాన మంత్రి డా. మన్మోహన్ సింగ్ గారు ప్రధాన మంత్రి గా ఉన్న సమయంలో తెచ్చిన ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం, గృహ హింస నిరోధక చట్టం, విద్య హక్కు చట్టం ఆహార భద్రత చట్టం , అను ఒప్పొందము తెలంగాణ రాష్ట ఏర్పాటు బిల్లు డా. మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రి గా ఉన్న సమయంలో వచ్చాయని భారత దేశ పరిపాలన రంగంలో మన్మోహన్ సింగ్ తెచ్చిన సమస్కరణలు దేశంలోని నీరు పేద,సామాన్య మధ్య తరగతి ప్రజల ఆర్థిక, సామాజిక, పురోగతి కి వారి సేవలు దోహదం చేశాయని డా మన్మోహన్ సింగ్ గారి మృతి పట్ల మా నివాళులు అర్పిస్తున్నట్లు ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర తెలిపారు.

## శాంతినికేతన్ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళి

(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట)

సదాశివపేట పట్టణం నందు శాంతినికేతన్ విద్యాలయంలో మాజీ ప్రధాని గౌరవనీయులు శ్రీ మన్మోహన్ సింగ్ గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈరోజు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారి మరణ వార్త దేశ ప్రజలకు తీరని శోకసముద్రం వైపు నడిపింది. దేశ ఆర్థికవేత్త అయిన మన్మోహన్ సింగ్ గారు ఆర్థికంగా భారతదేశాన్ని బలమైన దేశంగా బడ్జెట్ రూపొందించే మహోన్నతమైన వ్యక్తిగా భారత ప్రజలు వారిని మరచిపోరు ,వారి సేవలు మరిచిపోలేరు. మన్మోహన్ సింగ్ గారి లాంటి మహనీయులు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమైన విషయమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి అరవిందశ్రీ అన్నారు .భారత ప్రధాని మన్మోహన్ సింగ్ గారి మృతి సందర్భంగా నేడు పాఠశాలకు సంతాపంగా సెలవు ప్రకటించి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి అరవిందశ్రీ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు




## పోచమ్మ పరివార విగ్రహాల ప్రతిష్టాపన ఉత్సవాలు

తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ డిసెంబర్ 27:

రాయికల్ మండలం చింతలూరు గ్రామంలో పోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి.ఈ ఉత్సవాల్లో భాగంగా విగ్రహాల ఊరేగింపు పుణ్యాహావాచనం, అఖండ దీపారాధన,అగ్ని స్థాపన,వాస్తు,యోగిని, నవగ్రహ, క్షేత్రపాలక, సర్వతో భద్ర మండలం జలాధివాసం తదితర పూజాకార్యక్రమాలు పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ వేదపండితులు గోసంగారి మహదేవ్ శర్మ,శ్రీధర రాజశేఖర్ ,గుండయ్య శర్మ గోవిందుల శ్రీనివాస్ తదితరుల ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అనుపురం శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ ధరావత్ ప్రభాకర్,ఆలయ చైర్మన్ వోరుగంటి భూమా రావు , నాయకులు వోరుగంటి మోహన్ రావు,ముద్దం రమేష్, పిప్పరి జనార్ధన్, ముంజం సాయికిరణ్, అల్లెపు నర్సయ్య కదుర్ల రవి, కండ్ల పెల్లినర్సయ్య,కడ రాజేందర్ మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు



## ఈనెల 28 విలీన సభను జయప్రదం చేయండి

## దేశంలో అతిపెద్ద విప్లవ పార్టీగా అవతరించబోతున్న సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ

28 న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే విలీన సభను జయప్రదం చేయండి

తిరుమలయపాలెం ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీలో మాట్లాడుతున్న న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్

తెలుగు వెలుగు కూసుమంచి డిసెంబర్ 27

రాజకీయ సైతాంతిక పరంగా ఒకే ఎజెండాతో కొనసాగుతున్న రెండు న్యూడెమోక్రసీ పార్టీల కలయిక విప్లవ శ్రేణులకు బడుగు బలహీన వర్గాలకు మేలు జరుగుతుందని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేందర్ ప్రసాద్ అన్నారు ఈరోజు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీలో న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీలో వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలం చర్చలు అనంతరం 2013 చీలిక తర్వాత అనేక విధాలుగా విడిపోయిన న్యూడెమోక్రసీ పార్టీ ఇప్పుడు ఒకటవబోతోందనీ ఈ విలీన సభకు ముందస్తుగా ఈనెల 28న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సును ఏర్పాటు చేస్తున్నాం ఈ సదస్సును జయప్రదం కోరుతూ తిరుమలాయపాలెం మండలం లో వివిధ గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేస్తూ ఈరోజు మండల కేంద్రంలో జనరల్ బాడీలో వారు మాట్లాడుతు దేశంలో అర్ధవలస అర్ధ భూస్వామ్య విధానం కొనసాగుతుందని దాన్ని అంతం చేయటం కొరకు ఫ్యూడల్ వ్యవస్థను రద్దు చేయాలని మహత్తర పోరాటంలో ముందుకు సాగుతూ రెండు న్యూడెమోక్రసీ పార్టీల కలయిక జరగబోతుందని దున్నేవాడికే భూమి నినాదంతో వ్యవసాయక విప్లవాన్ని విజయవంతం చేయాలని ఏకైక లక్ష్యంతో ప్రతిఘటన పోరాట లైన్ ఏకైక మార్గమని రేపు రెండు న్యూడెమోక్రసీ పార్టీలు కలయిక భారతదేశానికి వన్నె తెచ్చే విధంగా జరగబోతుందని వారు అన్నారు దేశంలో నరేంద్ర మోడీ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకం భారతదేశ వ్యాప్తంగా ప్రజా ఉద్యమాలను ఉద్రుతం చేస్తామని వారు అన్నారు ఈ కలయిక భారతదేశవ్యాప్తంగా బడుగు బలహీన వర్గాల ప్రజానీకానికి మేలు జరుగుతుందని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణులు ప్రజాస్వామ్యవాదులు విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాలేరు డివిజన్ నాయకులు గొర్రెపాటి వీరస్వామి, పోలేపొంగు నాగయ్య, పరం వెంకటేశ్వర్లు, పేరాల శ్రీకాంత్, పాముల మోహన్రావు, భాస్కర్,కుసుమా తదితరులు పాల్గొన్నారు

## జగన్నాథస్వామి ఆలయ పిఠాది పతి శ్రీ జయరాం పండా మహారాజ్ ను దర్శించుకున్నా డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి డిసెంబర్ 27

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలంలోని బోర్గి గ్రామంలో శుక్రవారం నాడు ఒరిస్సా రాష్ట్రము నకు చెందిన జగన్నాథ్ పూరి దేవాలయ ఆలయ పిఠాదిపతి జైరాం పండా మహారాజ్ గారిని సంగారెడ్డి జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి పెట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి దర్శించుకున్నారు, అనంతరం మహారాజ్ ను శాలువాతో సన్మానం చేసి ప్రసాదం పొందారు. మతురా లంబాడిలు నిత్యం వారి ఇంటి దైవంగా భావించే జగన్నాథునికి ఒరిస్సా రాష్ట్రానికి వెళ్లి అక్కడ జంగన్నాథ స్వామినీ దర్శించు కోవడం జరుగుతుంది జైరాం మహారాజ్ గారు ఒరిస్సా నుండి మా ప్రాంతానికి రావడం మమ్మల్ని ఆశీర్వాదం ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని మాతురా గోపాల్ బ్యాంకు మిత్ర తెలిపారు మహారాజ్ మాట్లాడుతు ప్రతి ఒక్కరు దైవ మార్గం లో నడుస్తూ, తల్లి దండ్రులకు సేవ చేయాలనీ, వ్యాసనాలకు దూరంగా, ఉండాలని, ఒకరికి ఒకరు గౌరవించుకోవాలని తెలిపారు. ఇక్కడ నుండి స్వామి జగన్నాథ్ పూరి దర్శనానికి వచ్చిన భక్తులకు వారికీ ఆశ్రమం కల్పిస్తామని, గత నలభై సంవత్సరం నుండి ఈ తెలంగాణ ప్రాంతం నుండి వచ్చి భక్తులు తమ భక్తినీ చాటుతున్నారు అని అన్నారు , తద నంతరం అన్నదాన ప్రసాదం స్వికరించారు వారి వెంట సజనలాల్, గోపాల్, ముంగిలాల్ బానాపూర్ రాజు గ్రామస్తులు ఉన్నారు



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ నాయకులు

తెలుగు వెలుగు కూసుమంచి డిసెంబర్ 27

మౌనిక నిశ్చితార్థం వేడుక మహోత్సవంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ ముదిగొండ మండల పరిధిలోని యడవెల్లి గ్రామంలో మొండితోక ఏసు ( నరసయ్య ) మొండితోక ఎల్లమ్మ ( లక్ష్మి ) దంపతుల ప్రథమ పుత్రిక మౌనిక నిశ్చితార్థ వేడుక మహోత్సవములో నేడు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ కమిటీ నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ పాల్గొని వధువు మౌనికను వరుడు సంతోష్ కుమార్ లను అక్షింతలు వేసి ఆశీర్వదించినారు ఈ సందర్భంగా ఆనందరావు మాదిగ మాట్లాడుతూ నేడు ఈ నిశ్చితార్థ వివాహ వేడుక మహోత్స వంలో పాల్గొనటం చాలా సంతోషదాయకంగా ఉన్నదని తెలియజేసినారు ఈ నిశ్చితార్థ వేడుక ద్వారా దాంపత్య జీవితం లో ఒకటిగా జీవించబోతున్న నవ దంపతులు మౌనిక సంతోష కుమారులు వారి జీవితంలో అరమరికలు లేకుండా దాంపత్య జీవితాన్ని కొనసాగిస్తూ సమాజంలోని అందరికీ ఆదర్శంగా నిలవాల నీ ఈ సందర్భంగా కోరినారు ఈ వివాహ నిశ్చితార్థ వేడుక మహోత్సవంలో ఎంఎస్పీ జాతీయ కమిటీ నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ సతీమణి వంగూరి మరియమ్మ అల్లుడు మానుకొండ రవి కుమార్తెలు మానుకొండ మనీషా వంగూరి బ్యూలా మరియు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు



# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన

## మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 27**

నారాయణఖేడ్ మండలం సంజీవన్ రావుపేట్ గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ భూపాల్ గారి కుమారుని వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కును అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసన సభ్యులు మహా రెడ్డి భూపాల్ వారితోపాటు మాజీ ఎంపీటీసీ భూపాల్, గ్రామ పార్టీ అధ్యక్షులు పోచయ్య, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నాగారం అంజయ్య, ఇస్మాయిల్, శ్రీను తదితరులు ఉన్నారు.



# మహోన్నత వ్యక్తిని కోల్పోయామన్న జర్నలిస్టులు,

### కూసుమంచిలో మన్మోహన్ సింగ్ కు జర్నలిస్టుల నివాళ్ళు..

### మహోన్నత వ్యక్తిని కోల్పోయామన్న జర్నలిస్టులు, నాయకులు

**కూసుమంచి, డిసెంబరు 27:తెలుగు వెలుగు ప్రతినిధి**



భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అకాల మరణం పట్ల కూసుమంచి జర్నలిస్టులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, నివాళులు అర్పించారు. కూసుమంచి మండలం కేంద్రంలోని రాజీవ్ చౌక్ లో కూసుమంచి మండల జర్నలిస్టుల ఆధ్వర్యంలో జర్నలిస్టులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణం దేశానికి తీరని లోటు అని పేర్కొన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ పై తనదైన ముద్ర వేసిన నిబద్ధత గల నాయకుడు, విద్యావంతుడు వినయ విధేయత కలిగిన మహోన్నత వ్యక్తి మన్మోహన్ సింగ్ అని నామ కొనియాడారు.మన్మోహన్ సింగ్ చూపించిన మార్గదర్శకత్వం భవిష్యత్ తరాలకు ప్రేరణనిచ్చేదిగా నిలిచిపోతుందని కొనియాడారు. ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించడంలో ఆయన పోషించిన పాత్ర అమోఘమని గుర్తు చేశారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడు సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం, పేదల సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టడం దేశ ప్రగతికి ఎంతో మేలు చేసిందని తెలిపారు. నేషనల్ రూరల్ హెల్త్ మిషన్, ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం వంటి అనేక ప్రజల ప్రయోజన పథకాల ద్వారా సామాజిక న్యాయాన్ని కొనసాగించారని ప్రశంసించారు. ఈ కష్టకాలంలో కుటుంబసభ్యులు మనోధైర్యంతో ఉండాలని, మన్మోహన్ సింగ్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. "మన్మోహన్ సింగ్ జీవితం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని, దేశ అభివృద్ధి పట్ల ఆయన చూపిన కృషి చిరస్మరణీయంగా నిలుస్తుంది" అని జర్నలిస్టులు, నాయకులు అన్నారు.జర్నలిస్టులు పెండ్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, గరిణె నాగేశ్వరరావు, సంతోష్ కుమార్, ఇరుగు శ్రీనివాస్,కొమ్ము ప్రభాకర్,వెంకటేశ్వర్లు, గోవిందా వెంకట్, మోహన్ రావు, వెంకట్ రెడ్డి, కొమ్ము ప్రసాద్, మాజీ ఎంపీపీ రామసహాయం వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, ఎండీ. ఖలీమ్, బానోతు శ్రీనివాస్, బానోతు రాములు నాయక్, రామారావు,తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటి ఎన్నిక

**తెలుగు వెలుగు ప్రతినిధి హత్నూర డిసెంబర్ 27:**

హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ లో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా పిల్లమొల్ల అనిల్,ఉపాధ్యక్షులుగా జనగామనర్సింలు,కార్యదర్శిపిల్లముల్ల శ్రీకాంత్, ఉప కార్యదర్శిగా బొల్లారం మహేష్,కోశాధికారి కానుకుంట దుర్గేష్,ఉప కోశాధికారి పిల్లముల్లమహేందర్,సలహాధరులు సిద్ధార్థ,పబ్లిసిటీ సభ్యులు,సురేష్, మహేష్,సబ్యులుగా అనిల్ కుమార్, నాగేందర్,శ్రవణ్,సందీప్, సతీష్,అభిలాష్, గణేష్ , నందు, ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మాజీ అధ్యక్షులు జోగయ్య తెలిపారు. నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు అనిల్, మాట్లాడుతూ నాపై నమ్మకంతో అధ్యక్ష పదవి ఇచ్చినందుకు పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేశారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గాయత్రి సూపర్ మార్కెట్‌పై

# ఫుడ్ సేఫ్టీ అధికారుల దృష్టి అవసరం

**భద్రాద్రి కొత్తగూడెం ఇల్లందు తెలుగు వెలుగు**

ఇల్లందులోని గాయత్రి సూపర్ మార్కెట్ యాజమాన్యం నాసిరకం మరియు గడువు తీరిన వస్తువులను విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. నిత్యావసరాలు, ఆహార పదార్థాలు ఇలాంటి నాణ్యత లోపాలతో విక్రయించడం ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ఎక్స్పైరీ వస్తువులతో ఆరోగ్యానికి ముప్పు**

ఎక్స్పైరీ డేట్లు గడిచిన వస్తువులు మరియు నాసిరకం ఉత్పత్తులను విక్రయించడం ప్రజల ప్రాణాలకు హానికరమని ఆరోపణలు వచ్చాయి. ఆఫర్ల పేరుతో అమాయక ప్రజలను ఆకర్షించి కల్తీ వస్తువులు విక్రయించడం బాధ్యుల నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు అంటున్నారు.

**ముద్రగడ వంశీ హెచ్చరిక**

ఈ ఘటనలపై తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఇన్‌చార్జి ముద్రగడ వంశీ స్పందిస్తూ, "ప్రజల ఆరోగ్యానికి హానికరమైన ఈ వ్యాపారాలను తక్షణమే నిలిపివేయాలి. ప్రభుత్వ చర్యలు లేని పక్షంలో ప్రజలను సంఘటితం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం," అని హెచ్చరించారు.

**ప్రజల డిమాండ్: కఠిన చర్యలు**

స్థానికులు గాయత్రి సూపర్ మార్కెట్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. "ఇలాంటి వ్యాపారాలు కొనసాగితే ప్రజల ఆరోగ్యం మరింత ప్రమాదంలో పడుతుంది. ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలి," అని వారు కోరుతున్నారు.

**ఫుడ్ సేఫ్టీ అధికారుల జాగ్రత్త అవసరం**

సూక్ష్మంగా విచారణ జరిపి నాణ్యతా ప్రమాణాలు పాటించని వారికి శిక్ష విధించడం అత్యవసరం. ప్రజల ఆరోగ్యం మరియు భద్రతను కాపాడటానికి ఫుడ్ సేఫ్టీ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని సామాజిక సంఘాలు, ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# మాజీ ప్రధాని ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన

### పరకాల ఏఎంసి చైర్మన్ రాజిరెడ్డి,

### కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు కట్కూరి

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మరణ వార్త తెలిసి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మన్మోహన్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని బస్టాండ్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 1991 లో పీవీ నర్సింహారావు ప్రభుత్వం లో ఆర్థిక శాఖ మంత్రి గా ఆర్థిక సంస్కరణలు తెచ్చారు అని,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో పార్లమెంట్ లో కీలక పాత్ర వహించినారు,2004 లో ఈ దేశ ప్రధాన మంత్రి గా ఉపాధి హామీ,సమాచార చట్టం విద్య హక్కు చట్టం లాంటి అనేక మార్పులు తీసుకువచ్చి ఆర్థిక చాణక్యలతో దేశాన్ని ముందుకు నడిపించిన దిశాలి అని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి మాట్లాడుతు దేశాన్ని అగ్రస్థాయి ఆర్థిక శక్తిగా మార్చే దిశగా మన్మోహన్ సింగ్ నిత్య%శీ% అడుగులు వేశారని గుర్తు చేశారు. ఇట్టి కార్యక్రమంలో కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్,బ్లాక్ కాంగ్రెస్ వీర్ల చిన్ని, పరకాల లక్కం శంకర్,మార్కెట్ డైరెక్టర్ దాసరి బిక్షపతి,మాజీ ఎంపీటీసీ పర్నెం మల్లారెడ్డి,మాజీ సర్పంచ్ఇనుగాల రమేష్,మహిళా అధ్యక్షులు పసుల విజయ, ఎస్సీ సెల్ బొమ్మకంటి చంద్రమౌళి,కొత్తపెల్లి రవి,గూడెల్లి సదన్న,మంద నాగరాజు,చందుపట్ల రాఘవ రెడ్డి,దుబాసి వెంకట స్వామి,పాడి ప్రతాప్ రెడ్డి,బొచ్చు మోహన్, అలీ,దావు పరమేశ్వర్,ఉడుత సంపత్,యూత్ కాంగ్రెస్ మంద శ్యామ్, అల్లం శ్రీరామ్,దొమ్మటి నాని,మచ్చ సుమన్, బాసాని సుమన్,లక్కం వసంత,దాట్ల కోమల, కొడపాక ఐలయ్య, మంద వెంకటేష్,పసుల భద్రయ్య,నాగుర్ల శ్రీనివాస్,సోషల్ మీడియా గడ్డం శివకుమార్,చాడ రవీందర్ రెడ్డి,బొచ్చు కుమార్,జూపాక కిషన్,రాజేష్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు



### ఖేడ్ ఎమ్మెల్యే స్వగృహంలో

### మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారికి శ్రద్ధాంజలి ఘటించిన

### డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 27**

నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి స్వగృహంలో దివంగత నేత భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ మన్మోహన్ సింగ్ గారు పరమపదించారని తెలిసి శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులు అర్పించిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ గా, ప్రణాళికా సంఘంలో, యూజీసీ చైర్మన్, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, ప్రధానమంత్రిగా వారు దేశానికి వన్నె తీసుకొచ్చారు..పీవీ గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు, దేశ ఆర్థిక మంత్రిగా.. దేశంలో సంస్కరణలు తీసుకురావడంలో వారు పోషించిన పాత్రను దేశం ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది.అని అన్నారు డాక్టర్ మన్మోహన్ సింగ్ గారు మేధావి, మితభాషి, సౌమ్యుడు, స్థిత ప్రజ్ఞత కలిగిన నేతగా. మన్మోహన్ సింగ్ గారు మన యువతరానికి ఆదర్శం అని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు.. నిరాడంబర జీవితం, దేశం పట్ల వారి అంకిత భావం భావితరాలకు స్ఫూర్తి దాయకం..ఆ మహనీయుని పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.అని డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మండలాల అధ్యక్షులు. మున్సిపల్ కౌన్సిలర్లు. మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీటీసీ లు నాయకులు. కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు





### మరింత నిబద్ధత, కృతనిశ్చయంతో

# ప్రజలకు సేవ చేస్తా..

### కరీంనగర్ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తా..

### ఆ సంకల్ప శక్తిని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నా ..

### జన్మదినం సందర్భంగా ఇదే నా ప్రతిన..

**తెలుగు వెలుగు ప్రతినిధి**



తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు.. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 26 మరింత నిబద్ధత కృత నిశ్చయంతో ప్రజలకు నిరంతరం సేవ చేస్తానని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. తన నిరంతరం ప్రజల కోసమే పనిచేస్తానని, తన జన్మదినం సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్నానని తెలిపారు. గురువారం వెలిచాల రాజేందర్రావు మీడియాతో మాట్లాడుతూ కరీంనగర్ అభివృద్ధి కోసం శాయశక్తుల పాటుపడతానని, ఇదే తన ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు చెప్పారు. ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు సన్నిహితులు జర్నలిస్టు మిత్రులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మీ యొక్క శుభాకాంక్షలు, ప్రేమ అభిమానాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. ప్రజలు చూపిస్తున్న అభిమానము అండదండలతో మరింత రెట్టింపు ఉత్సాహంతో ప్రజాసేవకు పునరాంకితమవు తానని స్పష్టం చేశారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్ప శక్తిని మరింత రెట్టింపుగా ఇవ్వాలని, ఆ భగవంతుని కోరుకుంటున్నాను అని తెలిపారు. నిరంతరం ప్రజల సేవలను తరిస్తానని, తన తండ్రి జగపతిరావు లక్ష్యసాధనకు అహర్నిశలు పాటుపడతానని రాజేందర్రావు పేర్కొన్నారు. తన తండ్రి అడుగుజాడల్లో నిరంతరం ముందుకు సాగుతున్నానని తెలిపారు. తన జన్మదినం సందర్భంగా వేడుకలు నిర్వహించిన ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, సన్నిహితులు అభిమానులకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. కరీంనగర్ ను ముందు పెన్నడలేని విధంగా అభివృద్ధి చేయడంలో తాను ప్రత్యేక దృష్టిసారిస్తానని రాజేందర్ రావు హామీ ఇచ్చారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ

## గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాళులు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాయలంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డితో కలిసి తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాళులు అర్పించారు. మన్మోహన్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వివిధ హెూదాల్లో దేశానికి ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు.

**స్పీచ్ పాయింట్స్**

దేశం ఓ విశిష్ట వ్యక్తిని కోల్పోయింది. మన్మోహన్ సింగ్ 1932 సెప్టెంబర్ 26వ తేదీన పంజాబ్ లో జన్మించగా, అనారోగ్యంతో బాధపడుతూ 2024 డిసెంబర్ 26వ తేదీన మృతి చెందారు.

2004 - 2014వరకు మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా పనిచేశారు. 1991 అక్టోబర్ నుంచి 2019 జూన్ వరకు అస్సాం నుంచి రాజ్యసభ సభ్యునిగా, 2019 ఆగస్టు నుంచి 2024 ఏప్రిల్ వరకు రాజస్థాన్ నుంచి రాజ్యసభ సభ్యునిగా పనిచేశారు. భారత ఆర్థిక వ్యవస్థను సంస్కరించడంలో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర వహించారు. దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఆర్థిక వేత్తగా, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, ఆర్థిక మంత్రిగా దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలకు దిశానిర్దేశం చేశారు. ఆయన రాజకీయ జీవితం, వినయంతో కూడిన నడవడిక ఎప్పటికీ గుర్తుండిపోతాయి నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష ప్రత్యేక తెలంగాణ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయంలోనే నెరవేరింది. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే



తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తూ ప్రకటన చేశారు. 2008లో చారిత్రాత్మకమైన భారతదేశం - అమెరికా పౌర అణు ఒప్పందం పై సంతకం చేశారు. దేశంలో పేదవాళ్ల ఆకలి తీర్చేందుకు 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చారు. అధికారులు గుట్టుగా ఉంచే సమాచారాన్ని సామాన్యులు సైతం పొందేందుకు సమాచార హక్కు చట్టాన్ని 2005లో తీసుకు వచ్చింది కూడా మన్మోహన్ సింగే. ప్రతి భారతీయ పౌరుడికి ప్రత్యేక గుర్తింపు సంఖ్యను అందించాలనే లక్ష్యంతో మన్మోహన్ సింగ్ హయంలో ఆధార్ పథకం ప్రారంభించారు. - ఇప్పుడు అన్నింటికీ ఆధారం ఆధార్ కార్డే అయింది.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటన్న

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయం నందు శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటనీ,దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావి మన్మోహన్ గారని,ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనత వారికే దక్కుతుందని,ఎటువంటివివాదాలు లేకుండా 10 సంవత్సరాలు ప్రధానిగా పనిచేసి వివాహ రహితుడగా పేరు పొందారని,తెలంగాణ రాష్ట్ర ఏర్పాట కూడా శ్రీమతి సోనియా గాంధీ ,మరియు అప్పటి పోరాడని మన్మోహన్ సింగ్ సారథ్యంలోనే సాధ్యం కావడం జరిగిందనీ,కేంద్ర మంత్రిగా వారు చేసిన సేవలు దేశం ఎన్నటికీ మార్చిపోదని,సోనియా గాంధీ కి ప్రధానిగా అవకాశం వచ్చినప్పటికి మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా తీసుకు వచ్చిన ఆర్థిక సంస్కరణల దృష్ట్యా ప్రధాని పదవిని వారికి ఇవ్వడం జరిగిందని,వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటున్నట్లు ఈ సంధర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల డివిజన్ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దౌల్తాబాద్ లో ఘనంగా సామూహిక కుంకుమార్చన

**తెలుగు వెలుగు ప్రతినిధి హత్నూర డిసెంబర్ 27:**

హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ మాణిక్ ప్రభు ఆలయంలో పూజారి మాణిక్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక కుంకుమార్చన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి మాణిక్ శర్మ మాట్లాడుతూ 200 మంది ముత్తై దువులతో సామూహిక విశేష కుంకుమార్చన నిర్వహించినట్లు ఆయన తెలిపారు. పూజకు ముందు మందిరాన్ని పూలదండలు మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి పుణ్యకార్యాలు చేయాలని మాణిక్ శర్మ సూచించారు. భక్తి మార్గంలో నడిచి చెడు ఆలోచనలను తీసివేయాలని అప్పుడే మానవ మనుగడకు సార్థకత ఉంటుందని అన్నారు. అనంతరం పంచ హారతులు నిర్వహించారు. ఈ సందర్భంగా హసాజి దేవేందర్, ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు., ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామ పెద్దలు తదితరు పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో విలీనం

**శంకర్‌పల్లి తెలుగు వెలుగు: డిసెంబర్ 27: :**

భారత ప్రభుత్వ ఆదేశానుసారం తెలంగాణలో ఉన్న ఏ పి జి వి బి శాఖలు 01.01.25 నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో విలీనం కానున్నాయని శంకర్‌పల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ చాణిక్య రెడ్డి తెలిపారు. మేనేజర్ మాట్లాడుతూ ఈ కార్యాచరణ కారణంగా బ్రాంచ్ బ్యాంకింగ్, ఏటీఎం. %ఖ్రా×%, మొబైల్/ఇంటర్నెట్ బ్యాంకింగ్, ఏ ఈ పి ఎస్. సి ఎస్ పి. మొదలైన అన్ని బ్యాంకింగ్ సేవలు 28.12.24 నుండి 31.12.24 వరకు టి జి బి. లో అందుబాటులో ఉండవు. అత్యవసర అవసరాల కోసం ఖాతాదారులు రూ.5,000 వరకు నగదు పొందేందుకు తమ బ్రాంచ్ని 30.12.24 మరియు 31.12.24 తేదీలలో సందర్శించవచ్చు. మరిన్ని మరిన్ని వివరాల కోసం టోల్ ఫ్రీ నంబర్ 1800202725 కు కాల్ చేయండని కోరారు. అసౌకర్యానికి చింతిస్తున్నామని తెలియజేశారు.




# ఉచిత గర్బ కోష్ వ్యాధుల చికిత్స శిబిరం

## లింగ నిర్ధారణ వీర్యం తో కృత్రిమ గర్భధారణ తో ఆడ దూడలే పుడతాయి

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

వర్ధన్నపేట మండలం కట్రియాల గ్రామములో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించ నైనది ధమ్మన్నపేట పశువైద్య అధికారి డా.మలోత్ రాజేందర్ నాయక్ హాజరై ఈ శిబిరం నకు వచ్చిన పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో 56 పశువులు రాగా 18 ఎదకు రాని 22 దూడలకు నట్టల నివారణ మందులు 2 గేదెలకు కృత్రిమ గర్భధారణ 8 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారు. ఈ కార్యక్రమంలో నరుకుడు వెంకటయ్య , ఏ ఏం సి . చైర్మన్ వర్ధన్నపేట గోపాలమిత్ర సూపర్వైజర్ ఏంపటి రాజేశ్వర్ రావు, గోపాలమిత్రులు, మల్లెపాక సంపత్, సుదగోని గోపాల్, గుజ్జరి రాజు, మైదం రజిత,పాడి రైతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



# సిపిఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

**తెలుగు వెలుగు ప్రతినిధి హత్నూర డిసెంబర్ 27:**

వచ్చే నెల జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి లో జరిగే సిపిఎం పార్టీ రాష్ట్ర నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని. శుక్రవారం మహసభల వాల్ పోస్టర్ లు.సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాయిలు హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సిపిఎం పార్టీ మహాసభలు సంగారెడ్డి పట్టణ కేంద్రంగా నిర్వహించుకోవడం జరుగుతుందని ఈ మహాసభలో కార్మిక కర్షక మహాశయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ అందోల్ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్, హత్నూర మండల సిపిఎం పార్టీ నాయకులు బి మహిపాల్,శేఖర్, ఇంద్రసేన తదితరులు పాల్గొన్నారు.




# మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన

## వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి

## వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

హన్మకొండ లోని,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న మృతి చెందడం జరిగింది. అయన మృతికి సంతాపంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ , కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం రెండు నిమషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ.డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. వారు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు, ఒక ఆర్థిక వేత్తగా, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం ఎంతో బాధాకరం అని అన్నారు. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమలో మాజీ ఏం.ఎల్.సి. పుల్లా పద్మావతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి వరదరాజేశ్వర్ రావు, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, మాజీ కార్పొ రేటర్ ఏ. నాగరాజు, బుద్ధా జగన్, నాయకులు కూర వెంకట్, నాయిని లక్ష్మా రెడ్డి, మొహమ్మద్ అంకుష్, చక్రాల రఘు, డాక్టర్ పులి అనిల్ కుమార్ యాదవ్, కట్టా రఘుపాల్ రెడ్డి మొహమ్మద్ జాఫర్, గుంటి స్వప్న, మొహమ్మద్ అజ్గర్, పాలడుగుల ఆంజనేయులు, టి. మనోహర్, బి. శ్రీధర్ యాదవ్, క్రాంతి భరత్, షేక్ అహ్మద్, దండ్రే రమేష్, ఏదులాపురం లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలిపిన కాంగ్రెస్ నాయకులు

## మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తెలియని లోటు

**తెలుగు వెలుగు ప్రతినిధి టేక్మాల్ మండల్ డిసెంబర్ 27**

భారత దేశ మాజీ ప్రధాని, గొప్ప ఆర్థికవేత్త,సంఘ సంస్కర్త అయినటువంటి గౌరవ డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి మృతి దేశానికి తీరని లోటు అని టేక్మాల్ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్ అన్నారు. శుక్రవారం రోజు ఆయన మృతికి సంతాపంగా టేక్మాల్ మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక టేక్మాల్ బస్టాండ్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, కొవ్వొత్తులు వెలిగించి శ్రద్ధాంజలి ఘటించడం ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ గారు దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేసి ఆర్థిక వృద్ధి సాధించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని ,10 సం రాలు దేశ ప్రధానిగా దేశానికి సేవ చేశారన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గారు ప్రధానిగా ఉన్నప్పుడు ఆర్బీఐ గవర్నరుగా సేవాలందించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్, జోగిపేట్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ,డైరెక్టర్ రాజేష్ గౌడ్, ఎన్ ఎస్ యూ ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ రెడ్డి, మాజీ మండల కోసం సభ్యులు షేక్ మజర్,టేక్మాల్ పట్టణ అధ్యక్షులు భక్తుల కిషోర్, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి సిద్ధు, ఉపాధ్యక్షులు ఖాజా,మండల సీనియర్ నాయకులు ఆకులపల్లి పాపయ్య,భూంరెడ్డి,రాంచెందర్,సాకృ, చల్ల అనిల్, సాయిబాబ,వివిధ గ్రామాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేష్, శ్రీకాంత్, యువజన కాంగ్రెస్ నాయకులు గజేంధర్ గౌడ్, గొల్ల శ్రీనివాస్,విశ్వేశ్వర్,, శ్రీనివాస్,నారి,చింటూ, నాయకులు సేవాలాల్, మహేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు విభజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# మృతదేహానికి నివాళులు అర్పించిన

## మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 27**

నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు మాణిక్ ప్రభు గౌడ్ గారి తల్లి నింగమణి మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పిటిసి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, మాజీ సర్పంచ్ బాలయ్య, మాజీ ఉప సర్పంచ్ సాయిలు, మాజీ ఎంపీటీసీ సంగప్ప, గంగారెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షుడు పండరి, స్కూల్ చైర్మన్ బాలయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నరసింహా గౌడ్, హనుమంతరావు, నాయకులు గంట విఠల్ తదితరులు ఉన్నారు.



# ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసు

## 31 వరకు కెటిఆర్‌ను అరెస్ట్ చేయొద్దు

## హైకోర్టులో విచారణ..31కి వాయిదా

**హైదరాబాద్,డిసెంబర్27తెలుగు వెలుగు:**



ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ వాయిదా పడింది. కేటీఆర్‌ను ఈనెల 31 వరకు అరెస్ట్ చేయవద్దంటూ హైకోర్టు ఆదేశించింది. విచారణను డిసెంబర్ 31కి వాయిదా వేసింది. కాగా.. ఫార్ములా ఈరేస్ కేసుకు సంబంధించి ఇప్పటికే హైకోర్టు డిసెంబర్ 30 వరకు కేటీఆర్‌కు నాట్ టు అరెస్ట్ ఇచ్చిన విషయం తెలిసిందే. కేటీఆర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని, అరెస్ట్ చేయవద్దని గత విచారణలో హైకోర్టు ఆదేశించింది. శుక్రవారం ఫార్ములా ఈరేస్ కేసు హైకోర్టులో విచారణకు రాగా.. ఏసీబీ అధికారులు కౌంటర్ దాఖలు చేశారు. అలాగే ఏసీబీ మరో పిటిషన్ కూడా దాఖలు చేసింది. కేటీఆర్ నాట్ టు అరెస్ట్ ఆదేశాలను ఎత్తివేయాలని పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌కు సంబంధించి కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా కేటీఆర్, రాష్ట్ర ప్రభుత్వానికి న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 31 వరకు వాయిదా వేసింది. ఇప్పటి వరకు 30 వరకు ఉన్న నాట్ టు అరెస్ట్‌ను.. మరొక్క రోజుకు హైకోర్టు ధర్మాసనం పొడిగించింది. ఈనెల 31న నాట్ టు అరెస్ట్ పిటిషన్‌పైన అలాగే ఫార్ములా ఈ రేసింగ్‌కు సంబంధించి నమోదైన కౌంటర్‌పై కూడా హైకోర్టు పూర్తి స్థాయిలో విచారణ జరపనుంది. ఇప్పటి వరకు ఫార్ములా ఈరేస్ వ్యవహారానికి సంబంధించి సుదీర్ఘంగా వాదనలు వినిపించిన తర్వాత కేటీఆర్‌కు హైకోర్టు స్వల్ప ఊరటనిచ్చింది. అయితే దాన్ని కూడా ఎత్తివేయాలని, పూర్తి స్థాయిలో విచారణ జరపాలని ఏసీబీ పిటిషన్‌లో పేర్కొంది. ఈ సమయంలో కేటీఆర్‌కు బెయిల్ మంజూరు చేసినా, రిలీఫ్ ఇచ్చినా, నాట్ టు అరెస్ట్ ఇచ్చినా విచారణకు ఇబ్బందికర వాతావరణం ఉంటుందని ఏసీబీ వెల్లడించింది. నాట్ టు అరెస్ట్‌ను ఎత్తివేయాలని ఏసీబీ మరో పిటిషన్‌ను వేసింది. ఆ పిటిషన్‌కు సంబంధించి ప్రతివాదిగా కేటీఆర్‌ను చేర్చారు. దీంతో కేటీఆర్ కౌంటర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. డిసెంబర్ 31న ఫార్ములా ఈ కార్ రేస్‌పై ప్రభుత్వం వేసిన పిటిషన్‌పైన వాదనలు కొనసాగుతాయి. అలాగే నాట్ టు అరెస్ట్‌పై కేటీఆర్ కౌంటర్ దాఖలు చేసిన తర్వాత వాదనలు జరుగనున్నాయి. ఈ రెండు అంశాలపై డిసెంబర్ 31న ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత తెలంగాణ హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతుంది అనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

# వైసిపికి మరో నేత రాజీనామా

## రాజకీయాల నుంచి తప్పుకున్న మాజీ ఐఎఎస్ ఇంతియాజ్

**కర్నూలు,డిసెంబర్27తెలుగు వెలుగు:**



ఏపీలో అధికారం కోల్పోయిన తర్వాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వరుసగా షాక్‌లు తగులుతూ వస్తున్నాయి.. ఇప్పటికే సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు.. ప్రజాప్రతినిధులు ఇలా ఎంతో మంది పార్టీని వీడారు.. కూటమి పార్టీలో చేరుతున్నారు.. అయితే, తాజాగా వైసీపీ మరో షాక్ తగిలినట్టు అయ్యింది.. మాజీ ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ వైసీపీకి రాజీనామా చేశారు.. అలాగే మొత్తం రాజకీయాలకే గుడ్‌బై చెప్పాలని నిర్ణయించుకున్నట్టు ప్రకటించారు.. గత ఎన్నికల్లో కర్నూల్ జిల్లా నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఇంతియాజ్.. ఓటమి పాలయ్యారు.. అయితే, ఇప్పుడు ఇంతియాజ్ రాజీనామా లేఖ విడుదల చేశారు.. రాజకీయాలకు గుడ్ బై చెప్పాలని నిర్ణయం తీసుకున్నానని పేర్కొన్నారు.. కొన్ని నెలల క్రితం ప్రజాసేవే ధ్యేయంగా, ముఖ్యంగా కర్నూలు నగరంలో ఉన్న పేదలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఐఏఎస్ సర్వీస్ నుండి వీఆర్ఎస్ తీసుకొని రాజకీయాల్లోకి రావడం జరిగింది. కర్నూలు నియోజకవర్గం నుంచి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడం, ఎన్నికల ఫలితాలు మీ అందరికీ తెలిసిందే.. గత కొంత కాలంగా బంధుమిత్రులు మరియు శ్రేయోభిలాషులతో చర్చించ ఒక నిర్ణయానికి రావడం జరిగింది.. అదేమిటంటే.. రాజకీయ రంగం నుడి దూరంగా జరగటం.. రాజకీయాలకు దూరం అవుతున్నాను.. కానీ ప్రజాసేవ రంగానికి కాదు' అని పేర్కొన్నారు..ఇక, 'ఇప్పుడు ఒక రిటైర్డ్ ఏఐఎస్ అధికారిగా, సామాజిక స్పృహ కలిగిన వ్యక్తిగా మరియు సాహితీవేత్తగా ఒక మెరుగైన సమాజం కోసం, నా వంతు కృషి చేయటానికి సిద్ధంగా ఉన్నాను.. గత ఆరు నెలల కాలంలో నాకు సహకారం అందించిన ప్రతి ఒక్కరికి.. ముఖ్యంగా కర్నూలు నగర వాసులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.. రాబోయే రోజుల్లో సామాజిక అసమానతలను, రుగ్మతులను రూపుమాసేందుకు, పర్యావరణ కాలుష్యం తగ్గించేందుకు ఆ దిశగా పని చేసే స్వచ్ఛంద సంస్థలతో, వ్యక్తులతో పని చేయాలని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది..' అంటూ ఆ లేఖలో ఇంతియాజ్ పేర్కొన్నారు..

# అవినీతి వ్యతిరేక చర్యలపై వేగంగా స్పందించారు

## సమాజ సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చేవారు

## మన్మోహన్ మృతికి సంతాపం ప్రకటించన అన్నా హజారే

**రాలేగావ్ సిద్ధి,డిసెంబర్27తెలుగు వెలుగు:**

మాజీ ప్రధాని దివంగత మన్మోహన్ సింగ్ మృతికి ప్రముఖ సామాజిక కార్యకర్త, అవినీతి వ్యతిరేక ఉద్యమ నేత అన్నా హజారే సంతాపం తెలిపారు. ఆయన అవినీతికి వ్యతిరేకి అని, లోక్‌పాల్, ఇతర అవినీతి వ్యతిరేక చర్యలకు వేగంగా చర్యలు తీసుకున్న నేత అని కొనియాడారు. మహారాష్ట్రలో తన స్వగ్రామమైన రాలేగావ్ సిద్ధిలో జాతీయ వార్తా సంస్థతో హజారే మాట్లాడుతూ, పుట్టినవారికి మరణం తప్పదని, అయితే కొన్ని జ్ఞాపకాలు, వారసత్వం మాత్రం మిగిలి పోతాయని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు డాక్టర్ మన్మోహన్ సింగ్ కొత్త దిశను చూపించారని, దేశం, సమాజ సంక్షేమానికి సింగ్ ప్రాధాన్యతనిచ్చేవారని అన్నారు. లోక్‌పాక్ నిరసనలను చేపట్టిన సమయంలో తనను మన్మోహన్ చర్చలకు ఆహ్వానించారని, త్వరితగతిన నిర్ణయాలు తీసుకునేవారని అన్నా హజారే గుర్తు చేసుకున్నారు. 'ఆయన అవినీతికి వ్యతిరేకం. లోక్‌పాల్, లోకాయుక్త చట్టాలకు సంబంధించి వెంటనే నిర్ణయాలు తీసుకున్నారు. ఆయన ఎప్పుడు దేశం గురించి, ప్రజలకు ఎంత మెరుగైన సేవలందించాలనే విషయం గురించే ఆయన నిరంతరం ఆలోచించే వారు' అని హజారే పేర్కొన్నారు. భౌతికంగా మన్మోహన్ ఈలోకాన్ని విడిచిపెట్టినప్పుడు, ప్రజల మనసుల్లో ఎప్పటికీ జ్ఞాపకం ఉంటారని అన్నారు.




# నిజమైన రాజనీతిజ్ఞుడు మన్మోహన్

## దేశం కోసమే తన జీవితాన్ని దారపోశారు

## మన్మోహన్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తాం

## సీడబ్ల్యూసీ ప్రత్యేక సమావేశంలో తీర్మానం

**న్యూఢిల్లీ,డిసెంబర్27తెలుగు వెలుగు:**

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సంతాప తీర్మానం చేసింది. మన్మోహన్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తామని సీడబ్ల్యూసీ తీర్మానం చేసింది. ఆయన నిజమైన రాజనీతిజ్ఞుడని, దేశం కోసమే తన జీవితాన్ని దారపోశారని గుర్తు చేసుకున్నారు.ఏఐసీసీ కార్యాలయంలో సీడబ్ల్యూసీ సభ్యులు సమావేశమై సంతాప తీర్మానం చేశారు. శనివారం జరిగే మన్మోహన్‌సింగ్ అంతిమసంస్కారాల నిర్వహణపై కూడా చర్చించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, సోనియా, రాహుల్ గాంధీ, ప్రియాంక, తదితర నేతలంతా పాల్గొన్నారు. భారతదేశ రాజకీయ, ఆర్థిక రంగంలో మన్మోహన్ ఒక మహోన్నత వ్యక్తి అని, ఆయన చేసిన కృషి దేశాన్ని మార్చివేసిందని తెలిపింది. అందుకే ప్రపంచవ్యాప్తంగా ఆయనకు గౌరవాన్ని తెచ్చిపెట్టిందని గుర్తుచేసుకున్నారు. 1990 ప్రారంభంలో ఆర్థిక మంత్రిగా భారతదేశ ఆర్థిక సరళీకరణకు రూపశిల్పి అని కొనియాడారు. అసమానమైన దూరదృష్టితో వరుస సంస్కరణలను ప్రారంభించారన్నారు. దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి రక్షించడమే కాకుండా ప్రపంచ మార్కెట్లకు కూడా తలుపులు తెరిచాయని స్మరణచేసుకున్నారు. నియంత్రణ సడలింపు, ప్రైవేటీకరణ మరియు విదేశీ పెట్టుబడుల ప్రోత్సాహం వంటి విధానాల ద్వారా భారతదేశం వేగవంతమైన ఆర్థిక వృద్ధికి పునాది వేశారని నేతలు నెమరువేసుకున్నారు.ఆయన నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉద్భవించిందని కొనియాడారు. ఇది ఆయన ప్రతిభ, దార్శనికతకు నిదర్శనం అని సీడబ్ల్యూసీ పేర్కొంది. నిజమైన రాజనీతిజ్ఞుడు మన్మోహన్ సింగ్ అని పేర్కొంది.




# విద్యుత్ పెంచిన వారే ధర్నాలు చేయడం సిగ్గుచేటు

## జగన్‌ది పిచ్చి తుగ్లక్ వైఖరి

## మంత్రి అనగాని సత్యప్రసాద్

**అమరావతి, డిసెంబర్ 27తెలుగు వెలుగు:**

రాష్ట్రంలో కరెంట్ చార్జీల పెంపుపై వైసీపీ చేస్తున్న ధర్నాపై ఏపీ మంత్రులు, ఎమ్మెల్యేలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ హయాంలో పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా వైసీపీ నేతలనే నిరసన చేయడం సిగ్గు చేటు అంటూ విమర్శలు గుప్పించారు. మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ.. తన పాలనలో రాష్ట్ర విద్యుత్ రంగంపై దాదాపు లక్షా 30 వేల కోట్ల రూపాయల భారాన్ని మోపిన జగన్ ఇప్పుడు చిలకపలుకులు పలుకుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. యూనిట్‌కు ఐదు రూపాయలకు దొరికే విద్యుత్‌కు బదులు 8 నుంచి 14 రూపాయల వరకు కొనుగోలు చేసి ప్రజలపైన జగన్ రెడ్డి మోయలేని భారాన్ని మోపారన్నారు. సోలార్, విండ్ ఎనర్జీ పీపీఎలను రద్దు చేసి రాష్ట్రానికి 10 వేల మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్తును జగన్ అందుబాటులో లేకుండా చేశారని విమర్శించారు. 2022 నుంచి 2024 వరకు రెండేళ్ల కాలానికి రూ.17 వేల కోట్ల ట్రూఅప్ ఛార్జీలను పెంచాలని అనాడే జగన్ సర్కార్ ఆమోదించిందన్నారు. ఆ ట్రూ అప్ ఛార్జీలనే రెండేళ్ల పాటు పెంచకుండా ప్రస్తుతం డిసెంబర్ నుంచి అమలు చేయాలంటూ ఈఆర్సీ ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. తాను పెంచాలని సూచించిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా తానే పోరాటం చేయడం పిచ్చి తుగ్లక్ జగన్‌కు మాత్రమే చెల్లిందంటూ మంత్రి అనగాని సత్యప్రసాద్ విరుచుకుపడ్డారు. జగన్ కొత్త డ్రామాలకు తెర: ప్రత్తిపాటి పల్నాడు జిల్లా: ప్రజల చేతిలో క్షవరం అయినా జగన్ రెడ్డికి, వైసీపీ నేతలకు తత్వం బోధపడలేదని చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టినా జగన్ రెడ్డి, అతడి టీమ్ పద్ధతి మార్చుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వానికి పెరుగుతున్న ప్రజల మద్ధతు చూసి ఓర్వలేక జగన్ కొత్త డ్రామాలకు తెరలేపారన్నారు. ప్రస్తుతం ప్రజలపై పడిన విద్యుత్ చార్జీల భారం జగన్ అవినీతి , అత్యాశల వల్లే అని వ్యాఖ్యలు చేశారు. తన పాలనలో జగన్ రాష్ట్ర విద్యుత్ రంగానికి చేసిన నష్టం రూ. 1,29,503 కోట్లు అని తెలిపారు. ఐదేళ్లలో 10 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి, ప్రజల నడ్డివిరిచి మరీ జగన్ రూ.32,166 కోట్లు. దండుకున్నారన్నారు. తన పాలనలో జగన్ విద్యుత్ సంస్థలపై వేసిన అప్పులే రూ. 50 వేల కోట్లు అని తెలిపారు. అస్తవ్యస్త నిర్ణయాలు, అవినీతి అత్యాశతో రాష్ట్రాన్ని, విద్యుత్ రంగాన్ని నాశనం చేసిన ఘనత జగన్ దే అంటూ ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబుకు ఏ సంబంధం లేదు: కాల్వ శ్రీనివాసులు కూటమి ప్రభుత్వానికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి వైసీపీ ఓర్వటం లేదని రాయదుర్గం ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు అన్నారు. మొన్న రైతు కోసం, ఇవాళ కరెంట్ చార్జీల పెంపుపై ర్యాలీ హాస్యాస్పదంగా ఉందన్నారు. కరెంట్ చార్జీల పెంపునకు చంద్రబాబుకు ఏ మాత్రం సంబంధం లేదని స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ పాపాలే ఇవాళ ఛార్జీలు పెంపు పరిస్థితికి కారణమని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వమే విద్యుత్ కొనుగోలుకు ప్రతిపాదనలు ఇచ్చారని.. విద్యుత్ రంగాన్ని స్వార్థపూరిత ఆలోచలతో నాశనం చేశారన్నారు. అస్తవ్యస్త పాలనతో ప్రజలపై భారం మోపారని తెలిపారు. వైసీపీ చేసిన మోసానికి ఇవాళ వారే ర్యాలీలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను మభ్యపెడుతూ అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. జగన్ మోహన్ రెడ్డికి ప్రజా సమస్యలపై మాట్లాడే అర్హత లేదన్నారు. వైసీపీ ఆది నుంచి అసత్యాలు ప్రచారం చేస్తోందని.. దీన్ని ప్రజలు గమనించాలన్నారు. జగన్ పాపాలు కడిగేస్తూ.. రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. జగన్ ఎన్ని కుట్రలు చేసినా.. కూటమి ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థగా తీసుకొస్తుందని కాల్వ శ్రీనివాసులు స్పష్టం చేశారు.



# కాగజ్ నగర్ బోరిగామ్ గ్రామంలో పేకాట స్థావరం పై పోలీసుల ఆకస్మిక దాడులు

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, డిసెంబర్ : 27**

కాగజ్ నగర్ : కాగజ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల బోరిగామ్ గ్రామ శివారులో గల చెట్ల పొదలలో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై కాగజ్ నగర్ రూరల్ పోలీసుల ఆకస్మిక దాడి. ఐదుగురు పేకాట రాయుళ్ళ అరెస్ట్ 5,500/- రూపాయల నగదు, ఐదు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసూకున్నారు. జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస రావు ఐపీఎస్ ఆదేశాల మేరకు కాగజ్ నగర్ రూరల్ పోలీస్ పరిధిలోని బోరిగామ్ గ్రామ శివారులోని చెట్ల పొదలలో పేకాట ఆడుతునరాన్న పక్క సమాచారం మేరకు కాగజ్ నగర్ రూరల్ ఎస్సై సందీప్ , సిబ్బందితో కలిసి ఆకస్మికంగా దాడులు నిర్వహించగా పేకాట ఆడుతున్న ఐదుగురు జూదరులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 5,500/- రూపాయల నగదు, ఐదు బైకులను, పేక ముక్కలు స్వాధీనం చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం వారిని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని ఎస్సై సందీప్ తెలియజేశారు.



# శ్రీశైలం మల్లన్న స్వామి దేవాలయం హుండీ కౌంటింగ్ సేవలో

## వనపర్తి వర్తక సంఘం ఆర్య వైశ్య యువకులు

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 27 తెలుగు వెలుగు న్యూస్**

శ్రీశైలంమల్లికార్జున స్వామి హుండీ కౌంటింగ్ చేయడానికి వనపర్తి పట్టణ ఆర్యవైశ్య యువకులు పాల్గొన్నారు. హుండీ కౌంటింగ్ సేవలో వర్తక సంఘం అధ్యక్షులు పాలాది సుమన్ కిరాణం వ్యాపారి కల్వ భుపేష్ శెట్టి మహేష్ కూన చందు కొండ ప్రశాంత్ బచ్చు భరత్ కొండ కిశోర్ శ్రీకాంత్ హేమంత్ మనోజ్ కార్తీక్ రమణ నూకల హరి అరవిందు తదితరులు పాల్గొన్నారని కల్వ భుపేష్ ఒక ప్రకటనలో విలేకర్లకు తెలిపారు.



# ఉసిరికాయపల్లి శివారు ఓసి మూలమలుపు వద్ద రోడ్డు ప్రమాదం - ఇద్దరు మృతి

**ఖమ్మం జిల్లా కారేపల్లి తెలుగు వెలుగు**

ఉసిరికాయపల్లి శివారు ఓపెన్ కాస్ట్ ఏరియా మూలమలుపు వద్ద తీవ్ర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రెండు ద్విచక్ర వాహనాలు పరస్పరం ఎదురెదురుగా వచ్చి ఢీకొనడం వలన ఈ ప్రమాదం సంభవించింది.

**ప్రమాద వివరాలు:**

ఈ ప్రమాదంలో మల్లయ్య (40), ఉసిరికాయపల్లి గ్రామానికి చెందినవాడు సంఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు.మారుతి వెంకటేశ్వర్లు (25) గాయపడి ఖమ్మం హాస్పిటల్‌కు తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు.జడ్చర్ల శ్రీధర్ స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి బయటపడ్డాడు.తేజావత్ లక్ష్మణ్ అనే వ్యక్తికి గాయాలయ్యాయి.వాహనాలు:టీవీఎస్ ఎక్సెల్ (%ూ 04ఖీఖ0038) %పల్సర్ బైక్ (%ూ 04ఖీఱ6878)%కేసు దర్యాప్తు:ఈ ప్రమాదంపై కారేపల్లి ఎస్‌హెచ్ఓ రాజారాం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.**సామాజిక సందేశం:**వాహనదారులు మలుపుల్లో వేగాన్ని తగ్గించుకోవడం, ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా పాటించడం ద్వారా ఇలాంటి ప్రమాదాలను నివారించవచ్చు.



# మాజీ ప్రధాని మృతికి సంతాపంగా కొవ్వొత్తుల ర్యాలీ

**తెలుగు వెలుగు ప్రతినిధి హత్నూర డిసెంబర్ 27:**

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా హత్నూర మండలం దౌల్తాబాద్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు సంతాప సూచికంగా కొవ్వొత్తుల ర్యాలీ తో పాటు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం గొప్ప నాయకుని కోల్పోయిందని అన్నారు. వారు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు బీజం వేశారన్నారు. దీంతోపాటు గరీబి అటావో అన్న నినాదంతో గ్రామీణ పేద ప్రజలకు పని కల్పించాలని ఎన్ఆర్ఈజీఎస్ పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఒక ఆర్థికవేత్తగా, ఆర్బిఐ గవర్నర్ గా రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు చేశారని వారు ఈ సందర్భంగా కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకుడు హకీమ్, యువజన నాయకులు వరిగుంతం కృష్ణ, యువజన నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# విద్యుత్ ఛార్జీలపై వైసిపి వీధిపోరాటం

రాష్ట్రవ్యాప్తంగా భారీ ఆందోళన

ర్యాలీలు, ధర్నాలతో నిరసన ధ్వని

కూటమి ప్రభుత్వం హామీని

మరచిందని విమర్శలు

సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం

పవన్‌లపై రోజా రుసరుస

**అమరావతి,డిసెంబర్27తెలుగు వెలుగు:**

విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆందోళన బాట పట్టింది.. రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు, ర్యాలీలు, బైక్ ర్యాలీలు.. ఇలా పలు రకాలుగా ఆందోళన నిర్వహించారు.. ఊరూవాడ అధికార కూటమిపై విమర్శలు గుప్పిస్తూ ఆందోళనకు దిగారు. పలుచోట్ల ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించారు. పార్టీ ముఖ్య నేతలు ఆందోళనల్లో పాల్గొన్నారు. విద్యుతు ఛార్జీలు తగ్గిస్తామని చెప్పి, పెంచడంపై నేతలు మండిపడ్డారు. ప్రజల నడ్డి విరుస్తున్న విద్యుత్ ఛార్జీలు అంటూ ప్లకార్డులతో నిరసలను తెలిపారు. ఎక్కడిక్కడ ప్రజలు భారీ సంఖ్యలో వైసిపి ఆందోళనలో పాల్గొన్నారు. విద్యుత్ ఛార్జీలపై ఇచ్చిన మాట కూడా మరిచిపోయి ఆరు నెలల్లోనే రూ.15,485.36 కోట్ల బాదుడుకు తెర తీశారు. వాటిలో ఇప్పటికే నవంబరు బిల్లులో రూ.6 వేల కోట్లు వేయగా, వచ్చే నెల నుంచి మరో రూ.9,412 కోట్ల బాదుడుకు సిద్ధమయ్యారు. అలా ప్రజల నడ్డి విరుస్తున్నారు. దీంతో విద్యుత్ గృహ వినియోగదారులపై 25 నుంచి 55 శాతం వరకు అదనపు వడ్డన చేస్తున్నారు. ఎంత దారుణం అంటే.. ఇది శీతాకాలం. అంటే విద్యుత్ వాడకం తక్కువగా ఉంటుంది. ఇప్పుడే ఇంత భారం మోపితే, ఇక వేసవి కాలంలో విద్యుత్ వాడకంపై ఎంత భారం పడుతుందో అర్థం కావడం లేదు. ఆనాడు జగన్ ఎస్సీ, ఎస్టీల ఇళ్లకు నెలకు 200 యూనిట్ల వరకూ ఇచ్చిన ఉచిత విద్యుత్‌ను దూరం చేసింది. బిల్లులు చెల్లించాల్సిందే నంటూ వారిని వేధిస్తోంది. ఇప్పుడు తాజాగా అన్ని వర్గాలపైనే విద్యుత్ ఛార్జీల కొరడాను ఝుళిపిస్తోంది. ఒూష్ట్రంలో ప్రస్తుతం దాదాపు 195 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరుగుతోంది. డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా చేయలేక రాష్ట్రవ్యాప్తంగా సగటున 2 నుంచి 3 గంటల పాటు కోత విధిస్తున్నారు. వాడకం ఎక్కువగా ఉండే ఉదయం, సాయంత్రం, రాత్రి వేళల్లో అనధికారికంగా కోతలు అమలు చేస్తున్నారు. అయినా అధికారిక నివేదికల్లో విద్యువిత్ లోటు, కోతలు లేవంటూ బుకాయిస్తువిన్నారు. నిజానికి గతేడాది కంటే విద్యుత్ డిమాండ్ 1.17 శాతం తక్కువగా ఉన్నా, అది కూడా సరఫరా చేయలేక ప్రభుత్వం సన్నాయినొక్కులు నొక్కుతోంది. అదే గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో నిండు వేసవిలోనూ, బొగ్గు సరఫరా సంక్షోభంలోనూ ఎలాంటి కోతలు



లేకుండా విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని నేతలు వివరించారు. తిరుపతి జిల్లాలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత ఆర్కే రోజా.. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై విరుచుకుపడ్డారు.. ఎన్నికల హామీలను చంద్రబాబు మర్చిపోయారని దుయ్యబట్టారు.. ఇక, విద్యుత్ ఛార్జీలపై పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీ ఏమైందని అంటూ నిలదీశారు.. అసలు కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచుతూ పోతుంటూ.. డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ కల్యాణ్ అసలు ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలని నిలదీశారు.. ఏదేమైనా పెంచిన ఛార్జీలు తగ్గించేవరకు పోరాటం ఆగదని మాజీ మంత్రి ఆర్కే రోజా స్పష్టం చేశారు.. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ప్రజలపై మోపిన విద్యుత్ భారాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అన్నారు. విద్యుత్ చార్జీలు పెంచం.. వీలైతే తగ్గిస్తాం.. అంతేకాదు.. ప్రజల దగ్గర నుంచే విద్యుత్ కొనుగోలు చేస్తామని చంద్రబాబు మాట్లాడారు.. కానీ, నేడు కూటమి ప్రభుత్వం ప్రజలపై మోపిన భారంతో ప్రజలు అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇక, విద్యుత్ ఛార్జీలు పెంచం.. పెంచితే ఒప్పుకోమన్న పవన్ కల్యాణ్.. ఈ రోజు ఎందుకు ఆపలేకపోతున్నారు.. ఎందుకు సీఎంను నిలదీయలేకపోతున్నారని మండిపడ్డారు రోజా.. ఇక, ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై మాజీ మంత్రి ఆర్కే రోజా చేసిన సంచలన వ్యాఖ్యలు చేశారు.

# వైకుంఠ ద్వార దర్శనాలకు మాత్రమే అనుమతి

**తిరుమల, డిసెంబర్ 27తెలుగు వెలుగు:**

జనవరి 10 నుంచి 19వ తేది వరకు వైకుంఠ ద్వార దర్శనాలకు వచ్చే భక్తులకు టీటీడీ కీలక సూచనలు చేసింది. పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు టోకెన్లు, టికెట్లు ఉన్న భక్తులకు మాత్రమే అనుమతి ఉంటుందని వెల్లడించింది. భక్తులకు కేటాయించిన దర్శన తేదీ రోజున మాత్రమే భక్తులు తిరుమల దర్శనానికి రావాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి కోరారు. ఈ మేరకు అధికారులతో నిర్వహించిన సమీక్షలో పలు సూచనలు చేశారు.వైకుంఠ ద్వార దర్శనాలకు తిరుమలలో చేస్తున్న ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వైకుంఠ ద్వార దర్శన టోకెన్లు జారీ చేయనున్న 9 కేంద్రాల్లో భక్తులకు అసౌకర్యం కలగకుండా టీ, పాలు, కాఫీ పంపిణీ చేయాలని ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా పది రోజుల పాటు వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు, చంటి బిడ్డలు, వృద్ధులు, దివ్యాంగులు, రక్షణ, ఎన్ఆర్ఐ, మొదలైన విశేష దర్శనాలు పది రోజుల పాటు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. గోవింద మాల భక్తులకు ఎలాంటి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు ఉండవని, వైకుంఠ ద్వార దర్శన రోజుల్లో గదుల అడ్వాన్స్ రిజర్వేషన్ రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా లడ్డూ విక్రయ కేంద్రంలో ప్రతి రోజూ 3.50 లక్షల లడ్డూలను అందుబాటులో ఉంచాలని అన్నారు. చలి తీవ్రతకు భక్తులు ఇబ్బంది పడకుండా విశ్రాంతి గృహాల్లో వేడి నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మూడు వేల మంది యువ శ్రీవారి సేవకులు, స్కౌట్ అండ్ గైడ్స్ సేవలను క్యూలైన్ల నిర్వహణకు వినియోగించుకోవాలన్నారు.



# మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం

**అమరావతి, డిసెంబర్ 27తెలుగు వెలుగు:**

మాజీ ప్రధాని, ప్రఖ్యాత ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్‌జీ మరణం పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మన్మోహన్‌సింగ్ గొప్ప ఆర్థిక రాజనీతిజ్ఞుడని కొనియాడారు. 1991లో ఆర్థిక మంత్రిగా ఆయన చేసిన ఆర్థిక సంస్కరణల నుంచి ప్రధానమంత్రిగా ఎదిగి దేశానికి అవిశ్రాంతంగా సేవలందించారని అన్నారు. ఆయన మృతి దేశానికి తీరని లోటు. ఆయన కుటుంబానికి, ఆత్మీయులకు, అభిమానులకు సానుభూతి తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల విచారం వ్యక్తం చేశారు. అతని దూరదృష్టి విధానాలు, ఆర్థిక సంస్కరణలు భారతదేశం ప్రపంచ శక్తిగా ఎదగడానికి పునాది వేసిందని జగన్ అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పేర్కొన్నారు. మాజీ ప్రధాని,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం అత్యంత బాధాకరమని షర్మిల అన్నారు. భారత దేశ ఆర్థికశిల్పి మరణం దేశానికి తీరని లోటని వివరించారు. రెండు పర్యాయాలు దేశ ప్రధానిగా, అంతకు ముందు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, మన దేశానికి అందించిన సేవలు అమూల్యమని అన్నారు.



# అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు కుటుంబాలకు ఎస్పీ పరామర్శ

**ములుగు,డిసెంబర్ 27తెలుగు వెలుగు:**

అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు నేతలు బడే చొక్కారావు, కొయ్యాడ సాంబయ్య ఇళ్లను జిల్లా ఎస్పీ శబరీష్ శుక్రవారం సందర్శించారు. తాడ్వాయి మండలం కాల్వపల్లిలో బడే చొక్కారావు ఇంటికి వెళ్లి.. తల్లి బతుకమ్మకు నిత్యావసరాలు అందించారు. గోవిందరావుపేట మండలం మొద్దులగూడెంలో సాంబయ్య ఇంటికి కూడా వెళ్లారు ఎస్పీ. సాంబయ్య భార్య సుజాతకు నిత్యావసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ శబరీష్ మాట్లాడుతూ.. బడే చొక్కారావు, కొయ్యాడ సాంబయ్య అడవి వీడి జనంలోకి రావాలని ఎస్పీ శబరీష్ పేర్కొన్నారు. చొక్కారావు, సాంబయ్యపై ఉన్న రివార్డులతో పాటు ఇండ్ల మంజూరుకు ములుగు ఎస్పీ హామీ ఇచ్చారు.



# ఆంధ్రప్రదేశ్‌లో దేవాలయాలకు మంచిరోజులు

## టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి

**గుంటూరు, డిసెంబర్ 27తెలుగు వెలుగు:**



ఆంధ్రప్రదేశ్‌లో దేవాలయాలకు మంచి రోజులు వచ్చాయని టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో గుడిని గుడిలో లింగాన్ని సైతం మింగేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు తిరుమల స్వామివారి దేవస్థానంలో పరకామణి చోరీ సంఘటన నిదర్శనమని భాను ప్రకాశ్ ఆరోపించారు. భక్తులు సమర్పించే కానుకలను పరకామణి నుంచి దొంగిలించిన వ్యక్తితో లోక్ అదాలత్‌లో రాజీ చేసుకున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో కొందరు పెద్దలు టీటీడీకి చెందిన వందల కోట్ల రూపాయలతో జేబులు నింపుకున్నారని భాను ప్రకాశ్ ధ్వజమెత్తారు. తిరుమలలో దోపిడీపై విచారణ కోసం ఏపీ డీజీపీని కలవబోతున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం దేవాలయాల వ్యవస్థని పూర్తిగా నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత దేవాలయాలు, విగ్రహాలపై దాడులు పెరిగాయని ఆయన మండిపడ్డారు. పలు ఆలయాలకు చెందిన రథాలను సైతం కాల్చివేసిన ఘటనలు వెలుగు చూశాయని భాను ప్రకాశ్ ధ్వజమెత్తారు. తిరుమల దేవస్థానం ఆధ్వర్యంలో హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఉద్యమిస్తామని ఆయన చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో టీటీడీ నిధులను దారి మళ్లించే ప్రయత్నం చేశారని టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ సంచలన ఆరోపణలు చేశారు. ఏపీలో ఏ దేవాలయం నుంచి కూడా ఒక్క రూపాయి నిధులను ప్రభుత్వ కార్యక్రమాలకు ఉపయోగించకూడదని ఆయన డిమాండ్ చేశారు. మన హిందూ ఆలయాలను మనమే కాపాడుకోవాలని భాను పిలుపునిచ్చారు. దీనికి సంబంధించి విజయవాడలో జనవరి 5న జరిగే శంఖారావం కార్యక్రమంలో హిందూ ధర్మ పరిరక్షణకు తీర్మానం చేయనున్నట్లు భాను ప్రకాశ్ వెల్లడించారు.

# నాటి పాపాలు నేటికీ వెంటాడుతూనే ఉన్నాయ్ :

## మంత్రి బాల వీరాంజనేయ స్వామి

**ప్రకాశం, డిసెంబర్ 27తెలుగు వెలుగు:**



నాడు ముఖ్యమంత్రిగా జగన్ చేసిన పాపాలు నేటికీ రాష్ట్ర ప్రజలను వెంటాడుతూనే ఉన్నాయని మంత్రి బాల వీరాంజనేయ స్వామి విమర్శలు గుప్పించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... ప్రజలపై నాడు విద్యుత్ భారాలు మోపి నేడు ఏమీ ఎరుగనట్టు ధర్నాలకు పిలుపునివ్వడం సిగ్గుచేటని మండిపడ్డారు. తాను పెంచిన చార్జీలపై తన పార్టీ శ్రేణులతోనే ధర్నాలు చేయించడం సైకో చర్య. ఏపీఈఆర్సీ అనుమతించిన దాని కన్నా రూ.19 వేల కోట్లు అదనంగా విద్యుత్ కొనుగోళ్లకు ఖర్చు చేయడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. యూనిట్ రూ.5 లకే వచ్చే విద్యుత్‌ను కమీషన్ల కోసం బహిరంగ మార్కెట్‌లో రూ.8 నుంచి రూ.14 కు కొనుగోలు చేసింది జగన్ కాదా అని నిలదీశారు. జగన్ తన అవినీతిని ప్రజలపై సర్దుబాటు ఛార్జీల రూపంలో భారం మోపేందుకు నాడే ఏపీఈఆర్సీ అనుమతి కోరింది వాస్తవం కాదా అని అడిగారు. జగన్ అవినీతి, ధన దాహం వల్లే ప్రజలపై విద్యుత్ భారం పడిందన్నారు. ఇవ్వన్నీ తెలిసి కూడా దొంగే దొంగ అన్నట్టు జగన్ తీరు ఉందంటూ విమర్శలు గుప్పించారు. పవర్ చార్జీలు పెంచినందుకే జగన్‌కు ప్రజలు పవర్ పీకేశారన్న విషయం జగన్ తెలుసుకోవాల్నారు.. జగన్ ఇకనైనా ప్రజలను మోసం చేయడం మానుకొని వాస్తవాలు గ్రహించాలని మంత్రి బాల వీరాంజనేయ స్వామి హితవుపలికారు.

**జగన్‌ది తుగ్లక్ చర్యే: మంత్రి గొట్టిపాటి**

కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదన జగన్ రెడ్డి హయాంలోనే జరిగిందని తెలిపారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే చార్జీలను పెంచాలని డిస్కంలు ఈఆర్సీని కోరాయన్నారు. 10 సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన వైసీపీకి ధర్నా చేసే నైతిక హక్కు లేదని అన్నారు. జగన్ విద్యుత్ చార్జీలు పెంచాలని ప్రతిపాదించి.. నేడు వాటిపై ధర్నాలు చేయడం తుగ్లక్ చర్య అంటూ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శలు గుప్పించారు.

**వైసీపీ నిరసనలు...**

కాగా.. కరెంట్ చార్జీల పెంపునకు నిరసగా ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ పోరుబాటకు దిగింది. విశాఖపట్నంలోని గురుద్వార్ జంక్షన్ నుంచి ఏపీఈపీడీసీఎల్ కార్యాలయం వరకు వైసీపీ నేతల పాదయాత్ర చేపట్టారు. మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్, వైసీపీ నేతలు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. అలాగే ఉమ్మడి కడప జిల్లాలో వైసీపీ నిరసన ర్యాలీలు చేపట్టింది. పులివెందుల్లో ఎంపీ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యుత్ చార్జీల పెంపుకు నిరసనగా వైసీపీ నేతలు ర్యాలీలు నిర్వహించారు.

# న్యూ ఇయర్ గిఫ్ట్‌ల పేరుతో మోసం

## సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## హెచ్చరించిన ఆర్టీసీ ఎండి సజ్జన్నార్

**హైదరాబాద్,డిసెంబర్27తెలుగు వెలుగు:**

కొద్దిరోజుల్లో కొత్త సంవత్సరంలో అడుగుపెట్టబోతున్నాము. అయితే కొత్త సంవత్సర వేడుకలపై సైబర్ కేటుగాళ్లు ఫోకస్ పెట్టారు. న్యూయర్ విషెస్ అంటూ అమాయకులను దోచుకునే ప్లాన్‌లో ఉన్నారు. దీనిపై ముందుగానే అలర్ట్ అయిన సైబర్ క్రైం అధికారులు ప్రజలకు తగు సూచనలు జారీ చేస్తున్నారు. మరోవైపు రాష్ట్ర ప్రజలకు సీనియర్ ఐపీఎస్, టీజీ ఆర్టీసీ ఎండీ వీ.సీ.సజ్జనార్ ఎక్స్ వేదికగా హెచ్చరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షల పేరుతో ఉన్నదంతా దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు ఎ÷-లాన్ వేశారని, అలర్ట్‌గా ఉండాలని తెలిపారు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా వారి చేతికి చిక్కి ఖాతాలు ఖాళీ చేసుకోవడమే కాదు, ఫోన్లలో ఉన్న వ్యక్తి గత సమాచారం అంతా పోగొట్టుకోవాల్సి వస్తుందన్నారు. న్యూ ఇయర్ విషెస్ చిత్రాలు, సందేశాలను మీ పేరుతో సహ తయారు చేసుకొని ఇతరులకు పంపవచ్చని, ఇందుకోసం ఈ కింది లింకుపై క్లిక్ చేసి వివరాలు నమోదు చేస్తే చాలని స్మార్ట్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నారు. పొరపాటున వాటిపై క్లిక్ చేశారంటే తిప్పలు తప్పవన్నారు. ఆండ్రాయిడ్ ప్యాకేజీ కిట్(ఏపీకే) ్ర÷ల్స్ రూపంలో పంపే ఈ గూఢచర్య అప్లికేషన్ ఒకసారి ఫోన్లోకి జొరబడిందంటే అందులోని సమస్త సమాచారం నేరగాళ్ల అధీనం లోకి వెళ్లిపోతుందన్నారు. బ్యాంకు ఖాతాల వివరాలు, ఫొటోలు, వీడియోలు, కాంటాక్ట్ నంబర్లు, ఇతర ్ర÷ల్స్ అన్నీ తీసేసుకుంటారు. కాబట్టి నూతన సంవత్సర సందేశాల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఇప్పటికే పెద్ద ఎత్తున సందేశాలు పంపుతున్న సైబర్ కేటుగాళ్లు రాబోయే రెండు, మూడు రోజుల్లో తమ దాడుల్ని తీవ్రతరం చేసే అవకాశం ఉంది.. జాగ్రత్త!! అంటూ సజ్జనార్ ట్వీట్ చేశారు.



# లోన్ డబ్బుల కోసం యువతికి వేధింపులు

## ఇద్దరు రికవరీ ఏజెంట్ల అరెస్ట్

**తిరుపతి,డిసెంబర్27తెలుగు వెలుగు:**

సూళ్లూరుపేటలో లోన్ డబ్బులు కట్టాలని యువతిని వేధింపులకు గురి చేసిన ఇద్దరు రికవరీ ఏజెంట్లను పోలీసులు అరెస్టు చేశారు. కేసు వివరాలను జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు మీడియాకు వివరించారు. సూళ్లూరుపేటకు చెందిన యువతి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తోంది. ఆరు నెలల క్రితం ఆమె ఫినబుల్ యాప్‌లో లోన్ తీసుకున్నట్టు తెలిపింది. సమయానికి ఈఎంఐ చెల్లించకపోవడంతో తన ఫొటోలను అసభ్యకరంగా మార్చి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేస్తామని రికవరీ ఏజెంట్లు బెదిరించారు. బాధితురాలి తల్లిదండ్రులు, బంధువులకు ఫోన్ చేసి డబ్బులు కట్టలేదని దూషించారు. అంతటితో ఆగకుండా ఆమె సోదరుడికి కొన్ని న్యూడ్ ఫొటోలు కూడా పంపించారు. ఏజెంట్ల వేధింపులు తాళలేక యువతి పోలీసులను ఆశ్రయించింది. స్పందించిన పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. నాన్ బ్యాంకింగ్ ్ర÷నాన్స్ కంపెనీల వద్ద రుణాలు తీసుకొనే సమయంలో జాగ్రత్త అవసరమని జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు తెలిపారు. ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఫినబుల్ లోన్ యాప్‌పై సైబర్ క్రైమ్ కేసు నమోదు చేశామన్నారు.



# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ భారత ఆర్థికవ్యవస్థకు రూపశిల్పి : మాజీ రాష్ట్రపతి

**తెలుగు వెలుగు ప్రతినిధి**



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తీవ్ర సంతాపం తెలియజేశారు. మన్మోహన్ సింగ్ భారత ఆర్థిక వ్యవస్థకు రూపశిల్పి అని ఆయన అభివర్ణించారు. మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరనిలోటు మాత్రమే కాదని, వ్యక్తగతంగా తనకు కూడా లోటేనని అన్నారు.మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తీవ్ర సంతాపం తెలియజేశారు. మన్మోహన్ సింగ్ భారత ఆర్థిక వ్యవస్థకు రూపశిల్పి అని ఆయన అభివర్ణించారు. మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరనిలోటు మాత్రమే కాదని, వ్యక్తగతంగా తనకు కూడా లోటేనని అన్నారు. ఆయన తనకు చాలాకాలంగా తెలుసని, పొలైట్‌నెస్‌కు ఆయన గొప్ప ఉదాహరణ అని పేర్కొన్నారు.ఆయన భారత ఆర్థిక వ్యవస్థకు రూపశిల్పిగా తాను భావిస్తానని, తాను ఆయనకు నివాళులు అర్పిస్తున్నానని రామ్‌నాథ్ కోవింద్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఒక సెల్ఫీ వీడియోను రిలీజ్ చేశారు. వృద్ధాప్య సంబంధ అనారోగ్యంతో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గురువారం సాయంత్రం ఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రిలో కన్నుమూశారు.

# కేటీఆర్ మధ్యంతర బెయిల్ పొడిగింపు

**హైదరాబాద్, డిసెంబర్ 27తెలుగు వెలుగు:**

ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. హైకోర్టు ఆదేశం మేరకు ఏసీబీ కౌంటర్ దాఖలు చేసింది. కేటీఆర్‌ను అరెస్టు చేయకుండా జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని ఏసీబీ కోరింది. కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దన్న ఉత్తర్వులను ఈ నెల 31వ తేదీ వరకు కోర్టు పొడిగించింది. తదుపరి విచారణను కోర్టు ఈ నెల 31వ తేదీకి వాయిదా వేసింది. ఈ నెల 30 వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని వారం రోజుల క్రితం హైకోర్టు ఏసీబీని ఆదేశించిన సంగతి తెలిసిందే.



# అల్లు అర్జున్‌పై బచ్చన్ ప్రశంసలు

## ఆయనతో నన్ను పోల్చకండి

## కౌన్‌బనేగా కరోడ్‌పతిలో అమితాబ్ వ్యాఖ్యలు

**ముంబై,డిసెంబర్27తెలుగు వెలుగు:**

'పుష్ప2'తో టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. తాజాగా ఈ హీరోపై బాలీవుడ్ స్టార్ హీరో అమితాబ్ బచ్చన్ మరోసారి ప్రశంసలు కురిపించారు. బన్నీ గొప్ప ప్రతిభావంతుడని పేర్కొన్నారు. 'కౌన్ బనేగా కరోడ్‌పతి'లో ఓ కంటెస్టెంట్‌తో అల్లు అర్జున్ గురించి బిగ్ బీ మాట్లాడారు. అమితాబ్ బచ్చన్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న షో 'కౌన్ బనేగా కరోడ్‌పతి'. ప్రస్తుతం దీని 16వ సీజన్ ప్రసారమవుతోంది. దీని తాజా ఎపిసోడ్‌కు కోల్‌కతాకు చెందిన ఓ గృహిణి కంటెస్టెంట్‌గా వచ్చారు. ఆమె మాట్లాడుతూ.. తనకు అల్లు అర్జున్, అమితాబ్ అంటే ఎంతో ఇష్టమని చెప్పారు. దీనిపై అమితాబ్ స్పందిస్తూ.. 'అల్లు అర్జున్ తనకు వచ్చిన గుర్తింపులన్నిటికీ పూర్తి అర్హుడు. నేను కూడా అతడికి వీరాభిమానిని. ఇటీవల బన్నీ నటించిన 'పుష్ప: ది రూల్' విడుదలై మంచి విజయం సాధించింది. మీరు ఇంకా ఆ సినిమాను చూడకపోతే వెంటనే చూడండి. అతడు గొప్ప ప్రతిభావంతుడు. అతడితో నన్ను పోల్చొద్దు' అంటూ సరదాగా చెప్పారు. దీనికి ఆ కంటెస్టెంట్ స్పందిస్తూ.. 'కొన్ని సన్నివేశాల్లో మీ ఇద్దరి మేనరిజం ఒకేలా ఉంటుంది. ఈ షో వల్ల మిమ్మల్ని కలిశాను. ఏదోఒకరోజు అల్లు అర్జున్‌ను చూస్తే నా కల నెరవేరుతుంది' అని చెప్పారు. ఇక 'పుష్ప 2' ప్రచారంలో భాగంగా ముంబయిలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో బన్నీ మాట్లాడుతూ.. అమితాబ్ అంటే తనకు ఎంతో ఇష్టమన్నారు. ఆయన ఎన్నో సంవత్సరాల నుంచి ఇండస్ట్రీలో స్టార్‌గా ఉన్నారని.. ఎంతోమంది నటీనటులకు ఆయన స్ఫూర్తి అని చెప్పారు. అమితాబ్ సినిమాలు చూస్తూ పెరిగానన్నారు. ఆయన స్ఫూర్తితోనే తాను ముందుకువెళ్తున్నట్లు చెప్పిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన వీడియో షేర్ చేసిన అమితాబ్.. అల్లు అర్జున్ పనితీరుకు తాను అభిమానినని పోస్ట్ పెట్టారు. ఎన్నో మంచి విజయాలు అందుకోవాలని కోరారు. దీనికి బన్నీ రిప్లై పెడుతూ.. 'మీరు మా సూపర్ హీరో. మీనుంచి ఇలాంటి ప్రశంసలు నమ్మలేకపోతున్నా. నాపై మీకున్న ప్రేమకు ధన్యవాదాలు' అని పేర్కొన్నారు.





# మన్మోహన్‌తో విడదీయరాని బంధం

## ఇరుదేశాల బంధం బలోపేతం

## అగ్రరాజ్యం అమెరికా నివాళి

**వాషింగ్టన్,డిసెంబర్27తెలుగు వెలుగు:**

ప్రముఖ ఆర్థికవేత్త, భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపట్ల అగ్రరాజ్యం అమెరికా సంతాపం వ్యక్తం చేసింది. యూఎస్-భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం బలోపేతం చేయడంలో మన్మోహన్ సింగ్ గ్రేట్ ఛాంపియన్ అని కొనియాడింది. ఈ మేరకు యునైటెడ్ స్టేట్స్ సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఆంటోనీ బ్లింకెన్ ఒక ప్రకటన విడుదల చేశారు. గత రెండు దశాబ్దాలలో భారత్, అమెరికా మధ్య అధునాతన సంబంధానికి పునాది వేయడంలో డాక్టర్ సింగ్ సహకారాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 'మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణించినందుకు భారతదేశ ప్రజలకు యునైటెడ్ స్టేట్స్ హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తోంది. యూఎస్--భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపర్చిన వారిలో మన్మోహన్ సింగ్ ఒకరు. భారత దేశ అభివృద్ధికి ఆయన గొప్ప పునాదులు వేశారు. యుఎస్-ఇండియా పౌర అణు సహకార ఒప్పందాన్ని ముందుకు తీసుకెళ్లడంలో మన్మోహన్ సింగ్ కీలకంగా వ్యవహరించారు. ఈ ఒప్పందం భారత్ అమెరికాల మధ్య బంధాన్ని మరింత దృఢంగా చేసింది. ఆర్థిక సంస్కరణలతో భారత వేగవంతమైన ఆర్థిక వృద్ధికి దోహదపడిన మన్మోహన్ సింగ్ ఎప్పటికి గుర్తు ఉండిపోతారు. ఇండియా, యునైటెడ్ స్టేట్స్ మధ్య సంబంధాలను బలోపేతం చేయడం కోసం కృషి చేసిన మన్మోహన్ సింగ్ అంకితభావాన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటాం' అని పేర్కొన్నారు. సరికొత్త ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశ, దశ చూపిన ప్రధానిగా మన్మోహన్ సింగ్‌ను ఈ చరిత్ర ఎన్నటికీ గుర్తుంచుకుంటుంది. ఇక, ఆయన హయాంలో అమెరికాతో జరిగిన అణుఒప్పందం పెను సంచలనమే..! కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ సహా సొంత పార్టీ నుంచే తీవ్ర వ్యతిరేకత వచ్చినా దానిపై ఆయన (ఓజీనిపనీతజీని ÷ూతినిణఠ) ధైర్యంగా ముందుకెళ్లారు. తన మైనార్టీ ప్రభుత్వానికి వామపక్షాలు మద్దతు ఉపసంహరించుకొని హెచ్చరికలు జారీ చేసినా వెరవకుండా 2008లో అగ్రరాజ్యంతో అణుఒప్పందం చేసుకున్నారు. అందుకేనేమో.. నాటి అమెరికా అధ్యక్షుడు ఒబామా కు ఈయనంటే ప్రత్యేక అభిమానం. ఈ ఒప్పందం కుదిరిన రెండేళ్ల తర్వాత కెనడాలోని టొరంటో వేదికగా జీ20 సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఒబామా మాట్లాడుతూ మన్మోహన్‌పై ప్రశంసలు కురిపించారు. 'ప్రధాని చెబితే



ప్రజలు తప్పకుండా వింటారనే మాటను మీరు నిజం చేశారని ఈ వేదికపై నుంచి నేను బలంగా చెబుతున్నా' అని ప్రశంసించారు. ఆ తర్వాత తాను రాసిన 'ఎ ప్రామిస్డ్ ల్యాండ్' పుస్తకంలోనూ మన్మోహన్ గురించి ఒబామా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన అసాధారణ ప్రతిభ కలిగిన నిజాయతీపరుడు అని అభివర్ణించారు. భారత ప్రజల శ్రేయస్సు, ఆర్థిక సంస్కరణల కోసం ఆయన నిబద్ధతతో పనిచేశారని ప్రశంసించారు. తన సంస్కరణ లతో ఎంతోమందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చారన్నారు. తెలివైన, ఆలోచనాత్మక మైన, కపటం లేని నిజాయతీతో కూడిన వ్యక్తిత్వం మన్మోహన్ సొంతమని కొనియాడారు. 1998లో భారత్ పోఖ్రాన్ 2 అణుపరీక్షలు నిర్వహించింది. దీనిపై అప్పట్లో అగ్రరాజ్యం ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ క్రమంలోనే అంతర్జాతీయ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ మనపై పాక్షిక ఆంక్షలు విధించింది. అయితే, అమెరికాతో మన్మోహన్ చేసుకున్న అణుఒప్పందం తర్వాత భారత్‌పై ఉన్న ఈ ఆంక్షలు తొలగిపోయాయి.

# మన్మోన్ హయాంలో చారిత్రక నిర్ణయాలు

## సమాచారహక్కు చట్టం...ఉపాధి హామీ

## విశిష్ట గుర్తింపు కార్డు ఆధార్‌కు శ్రీకారం

**న్యూఢిల్లీ,డిసెంబర్27తెలుగు వెలుగు:**

మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ భారత ఆర్థిక విధానాలపై చెరగని ముద్ర వేశారు. ఆర్థిక సంక్షోభం నుంచి భారత్‌ను గట్టెక్కించడమే కాకుండా, ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా దేశాన్ని నిలిపారు. ప్రధానిగా పదేళ్లు సేవలందించిన ఆయన దేశ చరిత్రలో ఎన్నో కఠినమైన నిర్ణయాలు తీసుకున్నారు. దేశాభివృద్ధిలో తనదైన ముద్ర వేశారు. దేశానికి సరికొత్త దశ, దిశ చూపిన ప్రధానిగా చరిత్రలో నిలిచిపోయారు.2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా సేవలందించిన మన్మోహన్ సింగ్ మొదటి పర్యాయంలోనే దేశంలో ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారు. ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి సమాచారాన్ని తెలుసుకునే హక్కు సామాన్యులకు ఉండాలనే లక్ష్యంతో సమాచార హక్కు చట్టాన్ని తెచ్చారు. గ్రామీణ ప్రజలకు వ్యవసాయేతర ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో చారిత్రక ఉపాధి హామీ పథకానికి శ్రీకారం చుట్టారు. ప్రతి పౌరుడికి ఒక విశిష్ఠ గుర్తింపు సంఖ్య ఉండాలని ఆధార్ వ్యవస్థను తీసుకొచ్చారు. గ్రామీణ ప్రజల ఆరోగ్యం కోసం నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ చేపట్టారు. మన్మోహన్ సింగ్ పాలనాకాలంలోనే దేశంలో 3జీ, 4జీ సేవల ప్రారంభంతో మొబైల్ సాంకేతిక విప్లవం ఊపందుకుంది. ప్రైవేటు పాఠశాలల్లోనూ కొందరు పేద విద్యార్థులకు ఉచితంగా చదువుకునేలా నిబంధనలు రూపొందించింది. సామాన్యుడి చేతికి పాశుపత్రాస్త్రంలాంటి సమాచార హక్కును అందించింది. దేశంలో 3 కోట్ల మంది చిన్న, సన్నకారు రైతులకు రూ.72 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత మన్మోహన్ ప్రభుత్వానికే దక్కుతుంది. మన్మోహన్ ప్రభుత్వంలో దేశంలో జరిగిన మార్పులను గుర్తించిన ప్రజలు 2009లో మరోసారి యూపీఏ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారు. 2009 మే 22న మన్మోహన్ సింగ్ రెండోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. పైకి మృదుస్వభావిలా కనిపించినా దేశం కోసం తీసుకునే నిర్ణయాల్లో అత్యంత కఠినంగా వ్యవహరించారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పాటు, ఉపాధి హామీ పథకం ప్రారంభం వంటి ఎన్నో కీలక పరిణామాలు ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే చోటుచేసుకున్నాయి.



2008లో చారిత్రాత్మకమైన భారతదేశం-అమెరికా పౌర అణు ఒప్పందంపై సంతకం చేశారు. భారతదేశం ప్రపంచ అణు మార్కెట్లోకి ప్రవేశించడానికి, ఇంధన సంక్షోభాన్ని అధిగమించడానికి ఈ ఒప్పందం దోహదపడింది. యూపీఏ ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతిచ్చిన లెఫ్ట్ పార్టీలు ఈ ఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. మద్దతు ఉపసంహరించుకున్నాయి. అయినా మన్మోహన్ సింగ్ ఎక్కడా వెనక్కి తగ్గలేదు. అవసరమైతే ప్రధాని పదవికి రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమయ్యారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి ఏపీ మంత్రులు, ఎంపీలు సంతాపం

**అమరావతి, డిసెంబర్ 27 తెలుగు వెలుగు**

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపట్ల ఏపీ మంత్రులు, ఎంపీలు సంతాపం తెలిపారు. మన్మోహన్ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా మన్మోహన్ దేశానికి ఎన్నో సేవలు అందించారని తెలిపారు. దేశ ప్రగతికి మన్మోహన్ సింగ్ చేసిన సేవలను మరువలేమన్నారు. ఆర్థిక మేధావి కన్నుమూత దేశానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థను కొత్త పుంతలు తొక్కించిన ఘనత మన్మోహన్ సింగ్ దే అని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. మాజీ ప్రధాని మృతికి సంతాపం తెలిపిన పయ్యావుల.. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆర్బీఐ గవర్నరుగా, ఆర్థిక శాఖ మంత్రిగా.. ప్రధానిగా మన్మోహన్ సింగ్ ఆర్థిక రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారన్నారు. ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలు మరువలేమని అన్నారు. 1991లో మన్మోహన్ సింగ్ తెచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశ గతిని మార్చాయన్నారు. నరేగా చట్టం ద్వారా పేదలకు ఉపాధి చూపించారని.. ఆర్టీఐ చట్టం ద్వారా సమాచార విప్లవానికి బీజం వేశారని వెల్లడించారు. ఆర్థిక రంగంలో మన్మోహన్ సింగ్ స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ ప్రగతికి మన్మోహన్ సింగ్ చేసిన సేవలను మరువలేమని అన్నారు. ఓ రాజనీతిజ్ఞుడిని, ఓ ఆర్థిక సంస్కరణకర్తను దేశం కోల్పోయిందని మంత్రి పయ్యావుల కేశవ్ ఆవేదన వ్యక్తం చేశారు.

**ఆర్థిక శిల్పి మన్మోహన్ : సవిత**

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపై మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆర్థిక మేధావి కన్నుమూత దేశానికి తీరనిలోటన్నారు. భారత ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి వైపు పరుగులు పెట్టించిన ఆర్థిక శిల్పి మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించి పేదలకు అండగా నిలిచారు. మన్మోహన్?సింగ్ కుటుంబ సభ్యులకు మంత్రి సవిత తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

**మన్మోహన్ దేశం రుణపడి ఉంటుంది : స్పీకర్ అయ్యన్న**

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆకాంక్షించారు. దేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతిపట్ల అయ్యన్న తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "భారత ఆర్థిక వ్యవస్థకు నూతన దిశానిర్దేశం చేసిన దూరదృష్టి నాయకత్వం, విశాల దృష్టితో వ్యవహరించిన ప్రధానిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎప్పటికీ దేశ చరిత్రలో అజరామరంగా నిలిచిపోతారు. ఆయన నిశ్శబ్దం శక్తిగా మారిన గొప్ప నాయకుడు. ఆయన సద్విద్వానికి, నిబద్ధతకు ఈ జన్మంతా భారతదేశం రుణపడి ఉంటుంది" అని వ్యాఖ్యానించారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ







సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నామని స్పీకర్ అయ్యన్న పేర్కొన్నారు.

**హృదయపూర్వక నివాళులు: మంత్రి పార్థసారథి**

దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్ట పరచడంలో తనదైన ముద్ర వేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని హౌసింగ్, ఐఅండ్ పీఆర్ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఆర్బీఐ గవర్నర్‌గా, ప్రణాళిక సంఘం డెప్యూటీ చైర్మన్‌గా, ఆర్థిక మంత్రిగా, అనంతరం సుదీర్ఘ కాలం ప్రధాన మంత్రిగా ఆర్థిక సంస్కరణలను అమలు చేయడంతో పాటు ఉపాధి హామీ పథకం, ఆర్టీఐ వంటి చట్టాలను చేసి ప్రభుత్వ పాలనలో కూడా ప్రత్యేకతను చాటుకున్నారన్నారు. ఆర్థిక వేత్తగా, సుదీర్ఘ కాలం ప్రధాన మంత్రిగా కొత్త ఒరవడికి నాంది పలికిన వారి మృతికి ప్రగాఢ సంతాపం తెలియచేస్తున్నామని.. హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నామని మంత్రి పార్థసారధి తెలిపారు.

**ఆర్థిక వ్యవస్థ దిశను మార్చిన వ్యక్తి మన్మోహన్: మంత్రి అనగాని**

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ సంతాపాన్ని వ్యక్తం చేశారు. మన్మోహన్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంస్కరణలను ప్రవేశపెట్టి దేశ ఆర్థిక వ్యవస్థ దిశను మార్చిన వ్యక్తి మన్మోహన్ అని కొనియాడారు. పదేళ్లు ప్రధానిగా పనిచేసినప్పటికీ అతి సాధారణ జీవితాన్ని గడిపిన వ్యక్తి మన్మోహన్ అన్నారు. ఆయన లేని లోటు దేశానికి పూడ్చలేనిది అని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

**దేశాభివృద్ధిలో కీలకపాత్ర: ఎంపీ వేమిరెడ్డి**

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. దేశం ఒక గొప్ప ఆర్థికవేత్తని కోల్పోయిందన్నారు. ప్రధానిగానే కాక పలు కీలక పదవులు చేపట్టి దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించారు అని మన్మోహన్ సింగ్‌ను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కొనియాడారు.

# మౌనమే మన్మోహన్ సమాధానం

**విమర్శలకు..పనితనంతో జవాబు**

**చరిత్రే తనను గుర్తిస్తుందని ఆనాడే వెల్లడి**

**న్యూఢిల్లీ,డిసెంబర్27తెలుగు వెలుగు:**

రాజకీయాల మకిలి అంటని మహానేత మన్మోహన్ సింగ్. అందుకే యూపిఎ హయాంలో పదేళ్లు ప్రధానిగా ఆయన ఎన్ని విమర్శలు వచ్చినా మౌనంగా భరించారు. మౌనముని అంటూ అంతా హేళన చేసినా పల్లెత్తు మాట కూడా మాట్లాడే వారు కాదు. తన పని చేసుకుంటూ ముందుకు వెళ్లడం మాత్రమే ఆయనకు అలవాటు. ఓరకంగా చెప్పాంటే పివి సాన్నిహిత్యంతో ఆయన కూడా తక్కువ మాట్లాడడం..ఎక్కువ పనిచేయడం అన్నది అలవాటు చేసుకున్నారేమో. అయితే పదవిలో ఉన్నంతకాలం ఆ విమర్శలపై మౌనంగానే ఉన్న ఆయన ఒక పుస్తకం రూపంలో వాటికి కౌంటర్ ఇచ్చారు. 2018లో 'ఛేంజింగ్ ఇండియా'పుస్తకాన్ని విడుదల చేశారు. ఆర్థికవేత్త స్థాయి నుంచి దేశ ప్రధాని వరకు ఎదిగిన తన ప్రయాణాన్ని ఆ పుస్తకంలో వివరించారు. దాని విడుదల సందర్భంగా మన్మోహన్ సింగ్ మాట్లాడారు. 'నేనో మౌన ప్రధానినంటూ ప్రజలు కొందరు నన్ను పిలుస్తుండేవారు. ఈ పుస్తకం వారికి సమాధానం ఇస్తుంది. మీడియా ముందు మాట్లాడటానికి భయపడే ప్రధానిని కాను. నేను తరచూ ప్రెస్‌తో మాట్లాడుతుంటాను. విదేశీ పర్యటనను పూర్తిచేసుకొని తిరిగొచ్చేప్పుడల్లా మీడియా సమావేశంలో పాల్గొనేవాడిని. వాటన్నింటి గురించి పుస్తకంలో వివరించాను' అని ఆ సందర్భంలో విమర్శకులకు తనదైన రీతిలో బదులిచ్చారు. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గురువారం నిన్న రాత్రి మరణించారు. న్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా పని చేశారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. దేశ ప్రధానిగా విశేష సేవలు అందించిన ఆర్థికవేత్త, సంస్కరణలవాది మన్మోహన్‌సింగ్ మృతి దేశంలో విషాదం నింపింది. గురువారం రాత్రి 11 గంటల సమయంలో ఆయన మరణవార్త తెలిసిన వెంటనే అందరూ టీవీలకు అతుక్కుపోయారు. ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు చెక్కిన శిల్పమే మన్మోహన్ సింగ్. 1991 నుంచి 1996 వరకు దేశ ప్రధానిగా పీవీ పనిచేసిన పుడు ఆర్‌బీఐ గవర్నర్‌గా ఉన్న మన్మోహన్‌సింగ్ ప్రతిభను గుర్తించి ఆర్థికశాఖ మంత్రి బాధ్యతలు అప్పగించారు. 1992లో పీవీ, మన్మోహన్‌సింగ్ కలిసి ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలే ప్రపంచంలో మన దేశం తలెత్తుకుని నిలబడేలా చేశాయని ఆర్థిక రంగ నిపుణులు చెబుతుంటారు. అలా మన పీవీకి గురువుకు తగ్గ శిష్యుడిగా మన్మోహన్‌సింగ్ పేరు తెచ్చుకున్నారు. మాటలు లేవు.. మాట్లాడేది లేదు.. చేయాల్సిన పనులు చేసుకుంటూ వెళ్లే మౌనమునులుగా వీరు దేశ సేవలో తరించారు. జీవితాంతం వివాద రహితుడిగా మన్మోహన్ మౌనంగానే సమాధానం ఇచ్చేవారు. తనపై విమర్శలను పెద్దగా పట్టించుకోకుండా తనపని తనంతో జవాబు



ఇచ్చేవారు.అందరికంటే ఈ చరిత్రే నాపై దయ చూపుతుందని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పదేళ్లక్రితం అన్న మాటలివి. ఇప్పుడు అవి నిజమని నిరూపించి వెళ్లిపోయారని అన్నారు కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్. మన్మోహన్ సింగ్ మృతిపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఈసందర్భంగా ప్రధానిగా చివరి మీడియా సమావేశంలో ఆయన అన్న మాటలను గుర్తుచేసుకున్నారు. 'సమకాలీన మీడియా లేదా పార్లమెంట్‌లో ప్రతిపక్ష పార్టీల కంటే ఈ చరిత్ర నాపై దయ చూపుతుందని నేను నిజాయతీగా నమ్ముతున్నా' అని 2014లో మన్మోహన్ సింగ్ అన్నారు. సరిగ్గా పదేళ్ల తర్వాత ఆ మాటలు నిజమని ఇప్పటికే నిరూపించారని శశిథరూర్ రాసుకొచ్చారు. 2014 జనవరి 3న నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఆ సమయంలో జాతీయ మీడియా విలేకరి ఒకరు ఆయనను ఓ ప్రశ్న అడిగారు. 'కొన్ని సందర్భాల్లో మీరు పని చేయడానికి నిరాకరించారని, మీ మంత్రులను నియంత్రించుకోలేక పోతున్నారని ప్రచారం జరుగుతోంది. దీనిపై మీ స్పందన ఏంటని మన్మోహన్‌ను ప్రశ్నించారు. దీనికి ఆయన స్పందిస్తూ.. 'సమకాలీన మీడియా లేదా పార్లమెంట్‌లో ప్రతిపక్ష పార్టీల కంటే ఈ చరిత్ర నాపై దయ చూపుతుందని నేను నిజాయతీగా నమ్ముతున్నా. క్యాబినెట్ వ్యవస్థలో జరిగే అన్ని విషయాలను నేను బయటపెట్టలేను. సంకీర్ణ పాలనలో నెలకొనే పరిస్థితులు, ఇబ్బందులను దాటుకొని నేను చేయగలిగినంత ఉత్తమంగా పనిచేశానని బదులిచ్చారు. అయితే మన్మోహన్‌ను పదేపదే విమర్శించిన మోడీ మాత్రం.. ఇప్పుడు ఎన్ని విమర్శలు వచ్చినా మౌనంగా ఉండడం గమనించవచ్చు.

# మన్మోహన్‌సింగ్ హయాంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు

**రాష్ట్ర సాధనలో మన్మోహన్ సానుకూల అడుగులు**

**హైదరాబాద్, డిసెంబర్ 27తెలుగు వెలుగు:**

మంచి మనసున్న నాయకుడుగా పేరున్న మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కూడా అదే విధానాన్ని పాటించారు. ఎప్పటి నుంచో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణలో జరుగుతున్న బలిదానాలు, ఉద్యమాలను చూసిన ఆయన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సానుకూలంగా వ్యవహరించారు. జరిగిన ఆరవై ఏండ్ల సుదీర్ఘ పోరాటానికి మన్మోహనుడి ప్రభుత్వంలోనే ముగింపు లభించింది. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలోనే నెరవేరింది. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తూ డిసెంబర్ 9 ప్రకటన వెలువడింది. 1971లో తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తామని మాటతప్పిన కాంగ్రెస్ తప్పును 2014లో సరిదిద్ది, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు బాటలు వేసిన ఘనత ఆయనకు దక్కుతుంది. తన ప్రభుత్వానికి పూర్తిస్థాయి మెజార్టీ లేకున్నా అత్యంత వ్యూహాత్మకంగా తెలంగాణ బిల్లును ఉభయసభల్లో గట్టెక్కించారు. తెలంగాణ ఏర్పాటును కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆంధ్ర నేతలు, ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకించారు. కేంద్ర కేబినెట్‌లో ఉన్న ఏపీ నేతలు రాజీమానా చేస్తామని బెదిరించారు. అయినప్పటికీ మన్మోహన్ సింగ్ వెనక్కి తగ్గలేదు. పార్లమెంటులో రచ్చజరిగినా ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు పాస్ చేయించేందుకు మన్మోహన్ సింగ్ కీలక భూమిక పోషించారన్నారు అప్పటి కేంద్రహోంమంత్రి షిండే అన్నారు. ఇక అధికారం కోల్పోయాక కూడా విభజన సమస్యల పరిష్కారానికి మన్మోహన్ డిమాండ్ చేశారు. విభజన హామీలన్నింటిని నెరవేర్చాలన్నారు. ఇక, దశాబ్దాల పాటు తెలంగాణపై కొనసాగిన అణచివేత, ఆర్థిక దోపిడీ, సామాజిక, సాంస్కృతిక వివక్ష తెలిసిన అతికొద్ది మంది జాతీయ నాయకుల్లో మన్మోహన్‌సింగ్ ముందు వరుసలో ఉంటారు. తెలంగాణ ఆకాంక్షలను, రాష్ట్రం ఆవిర్భవించకపోతే జరిగే అనర్థాలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ పూసగుచ్చినట్టు వివరిస్తే అర్థం చేసుకున్న మనసున్న పాలకుడు మన్మోహన్ సింగ్.

**త్రిమూర్తుల కూర్పు.. డిసెంబర్ 9 ప్రకటన**

తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభిస్తామని యూపీఏ ప్రభుత్వం డిసెంబర్ 9న చేసిన ప్రకటనను త్రిమూర్తుల కూర్పుగా చెప్పుంటారు. ప్రకటన చేసింది నాటి హోంమంత్రి చిదంబరమే అయినా.. కేసీఆర్‌కు, మన్మోహన్ సింగ్‌కు మధ్య వారధిగా జయశంకర్ సార్ ఉన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు మద్దతు కూడగట్టడంలో కేసీఆర్‌కు మన్మోహన్ సింగ్ సూచనలు చేశారు.



# రైలు పట్టాల మీద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

**వరంగల్, డిసెంబర్ 27తెలుగు వెలుగు:**

వరంగల్ కాజీపేట రైల్వే స్టేషన్ల మధ్య ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. దర్గా రైల్వే గేటు వద్ద 40 ఏండ్ల వ్యక్తి డెడ్ బాడీ లభ్యమైనట్లు రైల్వే పోలీసులు వెల్లడించారు. అయితే శుక్రవారం ఉదయం ఈ మార్గం గుండా వెళ్తున్న గూడ్స్ రైలుకు ఎదురుగా వెళ్లి.. ఆ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. మృతుడు బ్లూ కలర్ ప్యాంట్, తెలుపు రంగు షర్ట్ ధరించాడని పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం డెడ్ బాడీని వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించామన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



# ఆస్తికోసమే పర్లయ్య హత్య

**కేసును ఛేదించిన పశ్చిమ పోలీసులు**

**వివరాలు వెల్లడించిన ఎస్పీ నయీం అస్మీ**

**ఏలూరు,డిసెంబర్27తెలుగు వెలుగు:**



పశ్చిమ గోదావరి జిల్లాలో సంచలనం సృష్టించిన చెక్కపెట్టెలో మృతదేహం కేసు పోలీసులు ఛేదించారు. ఆస్తికోసమే పర్లయ్యను హత్య చేసినట్లు గుర్తించారు. ఈ కేసులో దర్యాప్తు పూర్తయిందని ఎస్పీ నయీం అస్మీ తెలిపారు. ఈనెల 19న సమాచారం రాగానే ఉండి మండలం యండగండిలోని ఘటనాస్థలికి వెళ్లి దర్యాప్తు మొదలుపెట్టామన్నారు. ఈ కేసులో శ్రీధర్ వర్మ, అతడి రెండో భార్య రేవతి, ప్రియురాలు సుష్మ పాత్ర ఉన్నట్లు తేల్చామని చెప్పారు. మీడియా సమావేశం ఏర్పాటు చేసి కేసు వివరాలను ఎస్పీ వెల్లడించారు. 'మృతదేహం ఎలా వచ్చిందనే కోణంలో దర్యాప్తు ప్రారంభించాం. రంగరాజు కుమార్తెలు తులసి, రేవతి మధ్య గొడవలు ఉన్నాయి. రేవతికి 2016లో శ్రీధర్ వర్మతో వివాహం జరిగింది. తులసిని భర్త వదిలేయడంతో పుట్టింటికి వచ్చి ఉంటోంది. రంగరాజుకి 2.5ఎకరాల పొలం, కొంత స్థలం, బంగారం ఉన్నాయి. రంగరాజు ఆస్తి కోసం కుట్ర పన్నిన వర్మ.. తులసి అవసరాన్ని ఆసరాగా చేసుకుని ఈ కుట్రలో ఇరికించాలని చూశాడు. క్షత్రియ సేవా సమితి పేరిట తులసి ఇంటి నిర్మాణానికి సహకరిస్తున్నట్లు కొన్నాళ్లు వర్మ, రేవతి నాటకమాడారు.ఈ క్రమంలో కొన్నిరకాల వస్తువులను శ్రీధర్‌వర్మ పంపారు. డిసెంబర్ 19న పర్లయ్య మృతదేహం పంపించారు. డెడ్‌బాడీతో తులసిని భయపెట్టి.. ఆస్తి జోలికి రాకుండా చేయడమే లక్ష్యంగా వర్మ ఈ పన్నాగం పన్నాడు. పర్లయ్యను పట్టించుకునే వారు లేకపోవడంతో ఆయనను చంపేశారు. సుష్మకి చెందిన పొలంలో హత్య చేశారు. తాగి ఉన్న సమయంలో నైలాన్ తాడుతో కట్టి చంపారు. పర్లయ్యకు ముందు మరో వ్యక్తిని చంపాలని వర్మ ప్లాన్ చేశాడు. చెక్కపె÷-టటె పార్సిల్‌లో మృతదేహం ఇంటికి రావడంతో తులసి తొలుత భయభ్రాంతులకు గురైనా.. పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహం ఎక్కడి నుంచి వచ్చిందన్న కోణంలో విచారించగా అసలు నిందితుడు శ్రీధర్ వర్మ పాత్ర బయటపడింది. నిందితుడిని మచిలీపట్నం సమీపంలో అరెస్టు చేశాం. మామ ఆస్తి, అందులో తులసికి చెందాల్సిన వాటాపై కన్నేసి ఈ పథకం రచించినట్లు విచారణలో వర్మ తెలిపాడు. అతడిని ఏం చేసినా అడిగే వారు ఉండరనే తమ కుట్రలో పావుగా వాడుకుని బలిచేశారు. జూన్ నుంచి ఈ కేసుకు కుట్ర పన్నారు 100 మంది పోలీసు సిబ్బంది ఈ కేసు దర్యాప్తులో పాల్గొన్నారు' అని ఎస్పీ వివరించారు.

# పంజాబ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**బ్రిడ్జిపై నుంచి పడ్డ బస్సు: 8మంది మృతి**

**చండీగఢ్,డిసెంబర్27తెలుగు వెలుగు:**

పంజాబ్‌లో ఓ బస్సు బ్రిడ్జిపై నుండి పడిపోయింది. ఈ ప్రమాదంలో 8మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. పంజాబ్‌లోని భటిండాలో శుక్రవారం ఈ ఘటన జరిగింది.బస్సు తల్వాండి సాబో నుండి భటిండాకు బయలుదేరింది. భారీ వర్షం కారణంగా ప్రమాదవశాత్తు బస్సు బ్రిడ్జిపై నుండి కాల్వలోకి పడిపోయింది. ఆ సమయంలో బస్సులో 20 మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అప్రమత్తమై సంఘటనా స్థలానికి చేరుకుని, గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై దర్యాప్తుకు ఆదేశించినట్లు సీనియర్ పోలీసులు తెలిపారు.



# కానిస్టేబుల్ వేధింపులు

**పిహెచ్‌డి విద్యార్థి బలవన్మరణం**

**కేసు నమోదు చేసి పోలీసుల దర్యాప్తు**

**హైదరాబాద్,డిసెంబర్27తెలుగు వెలుగు:**



కానిస్టేబుల్ వేధింపులు భరించలేక పరిశోధక విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. ఈ ఘటన నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. ఉద్యోగం ఇప్పిస్తానని తండ్రి తీసుకున్న డబ్బు తిరిగివ్వాలని వేధించడంతో మనస్తాపానికి గురైన దీప్తి ఉరేసుకుని బలవన్మరణాని పాల్పడింది. ఈ కేసులో సంగీతరావు, అనిత, ఆమె తండ్రి సోమయ్యను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అనిత భర్త అనిల్, సైదులు పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు.నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఘటన వివరాలిలా ఉన్నాయి. నాచారంలోని బాపూజీనగర్ సరస్వతీకాలనీకి చెందిన పులివర్తి దీప్తి(28) హబ్సిగూడలోని ఐఐసీటీ(ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ)లో ప్రాజెక్టు అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. దీప్తి తండ్రి సంగీతరావు ఐఐసీటీలో పనిచేసి పదవీ విరమణ పొందారు. సంగీతరావుకు డీజీపీ కార్యాలయంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న బెల్లా అనిల్‌తో పరిచయముంది. సంగీతరావు.. అనిల్ భార్య అనితకు ఐఐసీటీలో ఉద్యోగం ఇప్పిస్తానని రెండేళ్ల క్రితం రూ.15 లక్షలు తీసుకున్నాడు. ఈ ఏడాది సెప్టెంబరు వరకూ ఉద్యోగం ఇప్పించలేదు. దీంతో అనిల్ తన డబ్బు తిరిగివ్వాలని దీప్తిని అడిగేవాడు. డబ్బు తన తండ్రి తీసుకున్నాడని, ఆయన తమతో చాలా ఏళ్ల నుంచి కలిసి ఉండడం లేదని సమాధానం చెప్పింది. అనిల్ పట్టించుకోకుండా తన భార్యతో నాచారం ఠాణాలో ఫిర్యాదు చేయించాడు. దీప్తి, సంగీతరావు మీద ఛీటింగ్ కేసు నమోదైంది. అనిల్, అనిత న్యాయస్థానంలో సివిల్ దావా కూడా వేశారు. మనస్తాపానికి గురైన దీప్తి బుధవారం రాత్రి 10 గంటల సమయంలో చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తల్లి వచ్చి చూసేసరికి అప్పటికే మరణించింది. ఫోన్ తనిఖీ చేస్తే.. సెల్ఫీ వీడియో ఉంది. నాచారం పోలీసులు అనిత, అనిల్, సోమయ్య, సైదులు మీద కేసు నమోదు చేశారు. 'నా మరణానికి అనిల్, ఆయన భార్య అనిత, ఆమె తండ్రి సోమయ్య కారణం. నాన్న డబ్బు తీసుకుంటే నామీద నకిలీకేసు నమోదు చేయించి జీవితాన్ని నాశనం చేశారు. ఈ కేసుల మీద పోరాడే స్థోమత లేదు. నా మరణంతోనైనా కుటుంబానికి న్యాయం జరుగుతుంది. నా చావుకు కారణమైన వాళ్లకు శిక్షపడాలి. నా మృతదేహాన్ని వైద్య పరిశోధనకు ఇచ్చేయండి' అని కన్నీరు పెట్టుకుంటూ సెల్ఫీ వీడియో చిత్రీకరించింది. దీప్తి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మద్యం మత్తులో బైక్ ప్రమాదం

**ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల మృతి**

**హైదరాబాద్,డిసెంబర్27తెలుగు వెలుగు:**

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు మృతి చెందారు. ఈ ఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బోరబండకు చెందిన ఆకాన్ష్, రఘుబాబు అర్ధరాత్రి సమయంలో బోరబండ నుంచి మాదాపూర్ వెళ్తుండగా.. మాదాపూర్ 100 ఫీట్ రోడ్‌లోని పర్వత్ నగర్ చౌరస్తా సమీపంలో బుల్లెట్ బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఘటనా స్థలిలోనే ఒకరు మృతి చెందగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందినట్లు మాదాపూర్ పోలీసులు తెలిపారు. బైక్ నడిపిన యువకుడు మద్యం మత్తులో ఉన్నాడని, అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.



# మన్మోహన్ మృతికి కాంగ్రెస్ సంతాపం

**వారంపాటు రాజకీయకార్యకలాపలకు దూరం**

**పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ వెల్లడి**

**హైదరాబాద్,డిసెంబర్27తెలుగు వెలుగు:**

మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతితో వారం రోజుల పాటు సంతాప దినాలుగా కాంగ్రెస్ ప్రకటించింది. ఇప్పటికే రాష్ట్రంలో ప్రభుత్వం కార్యాలయాలకు, విద్యాసంస్థలకు శుక్రవారం సెలవును ప్రకటించారు. నేటి కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాలతో పాటు జనవరి 3వ తేదీ వరకు అన్ని రాజకీయ కార్యక్రమాలు రద్దు చేస్తున్నట్లు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతికి ఆయన సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో అనేక ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ సద్గుణం, నిష్కళంకమైన చిత్తశుద్ధి ఉన్న వ్యక్తి అని అన్నారు. నవ భారతదేశానికి నిజమైన వాస్తుశిల్పిలలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఒకరని అన్నారు. భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం వార్త తనను తీవ్ర దిగ్భ్రాం÷-రతికి గురిచేసినట్లు తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గ్టటెక్కించిన మహా ఆర్థిక మేధావిగా ఆయన్ను కొనియాడారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికీ మరిచిపోదన్నారు. నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలన్నారు.



## మహిళలెవరూ సీఎం సమావేశానికి
# హాజరుకానవసరం లేదు : పూనమ్ కౌర్



ఇండస్ట్రీలో ఉన్న సమస్యలపైనే కాకుండా సామాజిక అంశాలపై ఎప్పుటికపుడు గొంతు వినిపించే నటీమణుల్లో టాప్‌లో ఉంటుంది పూనమ్ కౌర్. సోషల్ మీడియాలో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందని తెలిసిందే. ఈ భామ ఎప్పుడు ఏదో ఒక కామెంట్ వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. మహిళలెవరూ సీఎం సమావేశానికి వెళ్లేంత ముఖ్యమేం కాదంటోంది పూనమ్ కౌర్. ఈ మేరకు పూనమ్ కౌర్ ఎక్స్‌లో ట్వీట్ చేసింది. సీఎంతో సమావేశానికి మహిళలెవరూ కూడా ముఖ్యమైన వ్యక్తులుగా పరిగణించబడలేదు. ఎందుకంటే మహిళలకు ఎలాంటి సమస్యలుండవు. వ్యాపార సంబంధ విషయాలు, హీరోకు సమస్యలు వచ్చినప్పుడు మాత్రం పరిశ్రమ నిలబడుతుంది. కానీ మహిళలెవరికీ సమస్య ఉండదు.. అంటూ తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించింది పూనమ్ కౌర్. ఈ కామెంట్స్ సినీ ప్రముఖులతో భేటీను ఉద్దేశించి చేసినవేనంటూ పలువురు నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. మరి ఈ కామెంట్స్‌పై ఎవరెలా స్పందిస్తారనేది చూడాలి.

# మనం ఏదైనా చేయగలం : సమంత

కష్టతర సమయాల్లో ఎలా ఉండాలో కొంతమంది సెలబ్రిటీలను చూసి నేర్చుకోవచ్చు. అలాంటి వారి జాబితాలో టాప్‌లో ఉంటుంది చెన్నై సుందరి సమంత. సోషల్ మీడియాలో చురుకుగా ఉండే ఈ భామ ఎప్పటికప్పుడు ఏదో ఒక పోస్ట్‌తో ఫాలోవర్లు, అభిమానుల్లో జోష్ నింపుతూంటుంది. తాజాగా ఉదయాన్నే మోటివేషన్ క్లాసులు చెబుతోంది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన పోస్ట్ నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. మార్నింగ్ మోటివేషన్.. మనం చేయగలం సామ్ మీ కలలను ఫాలో అవండి.. వాటికి మార్గం తెలుసు.. కొటేషన్‌ను హైలెట్ చేస్తూ.. బహుశా చూస్తూ కూర్చోవడం మంచిది. లేదంటే కాసేపు వేచి ఉండవచ్చు. బిజీ ప్రపంచంలో మీకు కావలసిందల్లా సాధారణ జీవితం. ప్రణాళిక లేకపోవడమనేది కూడా ప్రణాళికలో భాగమే కావచ్చు.. చక్కర్లు కొట్టడానికి.. హ్యాపీ హాలీడేస్ అంటూ క్యాప్షన్ ఇచ్చింది. సమంత ఓ వైపు బెడ్‌పై దుప్పటి కప్పుకొని హాయిగా నిద్రపోతున్న స్టిల్.. మరోవైపు వర్కవుట్ స్టిల్‌ను షేర్ చేయగా.. ఇప్పుడీ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. గతేడాది శాకుంతలం, ఖుషి సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చింది సామ్. ఆ తర్వాత హిందీలో వరుణ్ ధవన్‌తో సిటడెల్ వెబ్‌సిరీస్‌లో నటించింది. ఈ ప్రాజెక్టు తర్వాత సామ్ నుంచి కొత్త సినిమా ప్రకటన రావాల్సి ఉంది.






## అల్లుఅర్జున్ బెయిల్
# పిటిషన్ వాయిదా

సంధ్య థియేటర్ ఘటనలో టాలీవుడ్ యాక్టర్ అల్లు అర్జున్ రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై నాంపల్లి కోర్టు విచారణ చేపట్టింది. ఈ విచారణకు అల్లు అర్జున్ వర్చువల్‌గా హాజరయ్యాడు. ఈ వ్యవహారంలో కౌంటర్ దాఖలు చేసేందుకు పీపీ కోర్టును సమయం కోరారు. ఈ కేసులో తదుపరి విచారణను కోర్టు వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. గతంలో విధించిన 14 రోజుల రిమాండ్ నేటితో ముగియనుంది. అయితే ఇదే కేసులో అల్లు అర్జున్‌కు హైకోర్టు ఇప్పటికే మధ్యంతర బెయిల్ ఇచ్చింది. పుష్ప2 సినిమా బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొకిసలాట ఘటనపై అరెస్టయిన అల్లు అర్జున్‌కు ఈ నెల 13న హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. నాలుగు వారాలపాటు ఈ బెయిల్‌ను మంజూరుచేసిన కోర్టు రూ.50 వేల వ్యక్తిగత బాండ్లు చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్‌కు సమర్పించాలని ఆదేశించింది.తొక్కిసలాటలో మరణించిన మహిళ భర్త ఫిర్యాదు మేరకు చిక్కడపల్లి పోలీసులు నమోదు చేసిన కేసులో అరెస్టు చేయకుండా బెయిల్ మంజూరు చేయాలంటూ అల్లు అర్జున్ దాఖలు చేసిన క్వాష్ పిటిసన్‌పై జస్టిస్ జువ్వాడి శ్రీదేవి ఎదుట సుదీర్ఘ వాదనలు జరిగాయి. అల్లు అర్జున్‌తోపాటు సంధ్య థియేటర్ యజమానులు ఇద్దరికి మధ్యంతర బెయిల్ మంజూరు చేశారు. ఇంకా అరెస్ట్ కాని ఇతర నిందితుల్లో నలుగురు సంధ్య థియేటర్ యజమానులపై కఠిన చర్యలు తీసుకోరాదని పోలీసులకు ఉత్తర్వులను జారీచేశారు.

## సల్మాన్‌ఖాన్ సికిందర్
# టీజర్ వాయిదా

బాలీవుడ్ స్టార్ యాక్టర్ సల్మాన్ ఖాన్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ సినిమాల్లో ఒకటి 'సికందర్'. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 2025 ఈద్ కానుకగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. మేకర్స్ ముందుగా ప్రకటించిన ప్రకారం టీజర్‌ను ఇవాళ ఉదయం 11:07 నిమిషాలకు లాంచ్ చేయాల్సి ఉంది.అయితే మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే. దేశమంతా సంతాపం ప్రకటిస్తున్న ఈ సమయంలో ఆయన మృతికి సంతాపంగా టీజర్ లాంచ్ ఈవెంట్‌ను వాయిదా వేస్తున్నాం. టీజర్‌ను రేపు ఇదే (ఉదయం 11:07) సమయానికి లాంచ్ చేస్తామని అధికారిక ఖాతాలో ట్వీట్ చేసింది నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్. సికిందర్‌లో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తుండగా.. సత్యరాజ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. సమాజంలోని అవినీతి, నేరాలకు వ్యతిరేకంగా పోరాడే వ్యక్తి కథ నేపథ్యంలో ఈ సినిమా ఉండబోతుందని ఇన్‌సైడ్ టాక్.




## మన్మోహన్ పాత్రను
## రిజెక్ట్ చేయాలనుకున్నా : అనుపమ్‌ఖేర్




మన్మోహన్‌సింగ్ మృతిపై రాష్ట్రపతి, ప్రధాని సహా పలువురు ప్రముఖులు, రాజకీయవేత్తలు సంతాపం వ్యక్తంచేశారు. తాజాగా నటుడు అనుపమ్ ఖేర్ కూడా మన్మోహన్ గుర్తు చేసుకుంటూ నివాళులు అర్పించాడు. ఈ క్రమంలోనే మన్మోహన్‌సింగ్ జీవితం ఆధారంగా తెరకెక్కిన 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్'ను బాలీవుడ్ సీనియర్ నటుడు అనుపమ్ ఖేర్ గుర్తుచేసుకున్నారు. ఈ సినిమాలో మన్మోహన్ పాత్రలో నటించాడు అనుపమ్ ఖేర్. మన్మోహన్ సింగ్ చాలా తెలివైన వ్యక్తి. ఎంతో నిజాయతీపరుడు, గొప్ప నాయకుడు. ఆయనను కలిసే అవకాశం నాకు రెండు సార్లు వచ్చింది. అయితే ఆయన జీవిత ఆధారంగా తెరకెక్కిన 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్' సినిమాలో నేను మన్మోహన్ పాత్రలో నటించాను. మొదట ఈ సినిమా కోసం చిత్రబృందం నన్ను సంప్రదించినప్పుడు నేను ఒప్పుకోలేదు. నా పర్సనల్ కారణాలతో పాటు రాజకీయ ఒత్తిడులకు తలవంచి ఈ ప్రాజెక్ట్‌ను వదిలేద్దమనుకున్నాను. కానీ ఒక గొప్ప వ్యక్తి జీవిత చరిత్రలో నటించే అవకాశం అందరికి రాదని ఈ సినిమాను అంగీకరించాను. నేను చేసిన గొప్ప సినిమాల్లో ఇదోకటి. ఆ చిత్రం వివాదాస్పదం అయ్యి ఉండవచ్చు.. కానీ ఆయన మాత్రం వివాదాలు లేనివాడు అంటూ అనుపమ్ చెప్పుకోచ్చాడు. అనుపమ్ ఖేర్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్'. ఈ సినిమాకు విజయ్ గుట్టే దర్శకత్వం వహించగా.. సంజయ్ బారు రచించిన 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్: ది మేకింగ్ అండ్ అన్ మేకింగ్ ఆఫ్ మన్మోహన్ సింగ్' అనే నవళ ఆధారంగా ఈ సినిమా వచ్చింది. 2019లో విడుదలైన ఈ చిత్రం తీవ్ర విమర్శలను ఎదుర్కోంది. మన్మోహన్ సింగ్ కూడా ఈ సినిమాపై స్పందిస్తూ.. ఇందులో చెప్పినవన్నీ అబద్దాలు అంటు చెప్పుకోచ్చాడు.



# వీరమల్లులో పాటపాడిన పవన్

టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ హరిహరవీరమల్లు. పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ఈ చిత్రానికి జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీలో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ రెండు పార్టులుగా రానుండగా.. హరిహరవీరమల్లు పార్ట్ 1 మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. కాగా న్యూ ఇయర్ కానుకగా మేకర్స్ ఏదైనా అప్‌డేట్ అందిస్తారేమోనని చూస్తున్న అభిమానులు, మూవీ లవర్స్ కోసం అదిరిపోయే వార్త నెట్టింట వైరల్ అవుతోంది. హరిహరవీరమల్లు ఫస్ట్ సింగిల్‌ను జనవరి 1న మధ్యాహ్నం 12 గంటలకు లాంచ్ చేయబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ఈ పాటను పవన్ కల్యాణ్ పాడటం విశేషం. తెలుగుతోపాటు మిగిలిన భాషల్లో కూడా పవన్ కల్యాణ్ వాయిస్‌తో పాట ఉండబోతుందట. ఇప్పటికే పవన్ కల్యాణ్ పాడిన పాటలు సూపర్ హిట్‌గా నిలువడమే కాదు.. బాక్సాఫీస్ వద్ద సూపర్ హైప్ క్రియేట్ చేశాయి. మరి పీరియాడిక్ డ్రామాకు స్టార్ యాక్టర్ వాయిస్ ఎలాంటి బజ్ క్రియేట్ చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ మూవీలో బాలీవుడ్ నటుడు, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. క్లైమాక్స్‌లో వచ్చే రెడ్ డ్రెస్ ఫైట్‌ను 42 రోజులపాటు చిత్రీకరించినట్టు ఇప్పటికే వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఇక ఇంట్రో సాంగ్, టైగర్ ఫైట్, మహల్ యాక్షన్ పార్ట్, కుస్తీ ఫైట్ సీన్, చార్మినార్ యాక్షన్ సన్నివేశాలు, ప్రీ ఇంటర్వెల్, ఇంటర్వెల్ భారీ యాక్షన్ సీక్వెన్స్, క్లైమాక్స్ వార్ సీన్ అభిమానులకు గూస్ బంప్స్ తెప్పించబోతున్నాయట.

# రెండు పార్ట్‌లుగా విజయ్ దేవరకొండ గౌతమ్ తిన్ననూరి ప్రాజెక్టు




టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ, జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబినేషన్ లో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. 'వీడీ12' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రానుండగా విజయ్ దేవరకొండ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. సితార ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. అయితే ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు నిర్మాత నాగవంశీ. ఆయన మాట్లాడుతూ.. వీడీ12 ప్రాజెక్ట్ రెండు పార్టులుగా రాబోతుందని ప్రకటించాడు. ఈ ఆలోచన సినిమా తీస్తున్న టైంలో రాలేదని.. షూటింగ్ స్టార్ట్ అవ్వకముందే ఈ ఆలోచన వచ్చినట్లు తెలిపాడు. అయితే ఈ రెండు పార్టులలో రెండు వేరు వేరు కథలు ఉంటాయని నాగవంశీ చెప్పుకోచ్చాడు. మరోవైపు ఈ సినిమాను వచ్చే ఏడాది మార్చిలో తీసుకురావడానికి ప్లాన్ చేస్తున్నట్లు తెలిపాడు. ఒకవేళ ఆ టైంలో పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు ఉంటే తమ సినిమాను వాయిదా వేయనునట్లు చెప్పుకోచ్చాడు.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690